


దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



SINCE: 1984
చైతన్య కాలేజ్
Cell: 93908 22625
ONE SITTING (For Discontinued)
B.Tech, M.Tech, Diploma
M.B.A, M.C.A, M.Sc, M.A.
B.A, B.Com, B.Sc, B.B.A,
U.G.C. Recog. Universities
10th & Inter TOSS / APOSS / NIOS



డైరెక్టర్: బి.వి. త్రినాథ్ యాదవ్ M.A, M.Ed, M.Phil, L.L.B



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 283 | ది. 22-1-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 283 | Date : 22-1-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


# పర్యాటకానికి ఏపీ అన్ లాక్

- హోటల్ రంగంలో అపార అవకాశాలు
- పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా
- దావోస్‌లో తమారా లీజర్ సీఈఓతో సీఎం చంద్రబాబు
- విశాఖలో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ కేంద్రం ఏర్పాటుకు కాలిబో ఏఐ సంస్థకు పిలుపు









**దావోస్,జనవరి 21 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో పర్యాటక ప్రాజెక్టులు ఏర్పాటు కోసం ఏపీని అన్ లాక్ చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ఆతిథ్య రంగంలో అపారమైన అవకాశాలను వినియోగించుకోవాలని సీఎం పారిశ్రామిక వేత్తలకు వివరించారు. దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు మూడో రోజు తమారా లీజర్ సీఈఓ సృష్టి శిబులాల్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రత్యేకించి ఆతిథ్య రంగంలో పెట్టుబడి అవకాశాలపై ముఖ్యమంత్రితో తమారా సంస్థ ప్రతినిధులు చర్చలు జరిపారు. రాష్ట్రంలోని ప్రకృతి అందాలు, పర్యాటక ప్రాంతాల గురించి వివరించిన సీఎం హోటల్ రంగంలో పెట్టుబడులకు విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో పర్యాటకాన్ని ప్రోత్సహించేలా ఇప్పటికే పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక హోదా ఇచ్చామని వివరించారు. పోలవరం నుంచి భద్రాచలం వరకు గోదావరి నదీ తీరంలో అద్భుతమైన టూరిజం కేంద్రాలు అభివృద్ధి చేసేందుకు ఆస్కారం ఉందని స్పష్టం చేశారు. కోనసీమ, గండికోట, అరకు, లంబసింగి లాంటి పర్యాటక ప్రాంతాల్లో ప్రాజెక్టులు ప్రారంభించే అంశాలపైనా సీఎం తమారా లీజర్ ప్రతినిధులతో చర్చించారు. ప్రస్తుతం ప్రతీ పర్యాటక ప్రాంతానికీ రోడ్లు, ఎయిర్ పోర్టులు అందుబాటులో ఉన్నాయని ఇప్పుడు ఏపీ అన్ లాక్ అయ్యిందని స్పష్టం చేశారు. టూరిజం దేశ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మార్చేస్తుందని... ఉపాధి కల్పిస్తుందని అన్నారు. ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ ప్రతీ జిల్లాలలోనూ అద్భుతమైన పర్యాటక కేంద్రాలున్నాయని వివరించారు. హోటల్ రంగానికి ఏపీలో ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. ఏపీలో ప్రాజెక్టులు పెట్టేందుకు ప్రతిపాదనలతో వస్తే సహకరిస్తామని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన తమారా ప్రతినిధులు గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజం పార్కులు ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్నామని ముఖ్యమంత్రికి తెలిపారు. విశాఖ సహా వివిధ ప్రాంతాల్లో హోమ్ స్టే ప్రాజెక్టులు చేపట్టేందుకు కూడా ఆసక్తిగా ఉన్నట్టు వెల్లడించారు. కమ్యూనిటీ ఫస్ట్ అనే నినాదంతో గిరిజన యువతకు నైపుణ్యాలు కల్పించేందుకు కూడా సిద్ధమని సీఎంకు వివరించారు.

**సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుకు కాలిబో ఏఐ ఆసక్తి..** ప్రపంచ ఆర్థిక సదస్సులో కాలిబో ఏఐ అకాడెమీ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ రాజ్ వట్టికూటి ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశం అయ్యారు. ఆ సంస్థ సీఈఓ స్కాట్ శాండ్స్ఫెర్ కూడా ముఖ్యమంత్రితో జరిగిన భేటీకి హాజరయ్యారు. వట్టికూటి ఫౌండేషన్ భాగస్వామ్యంతో అమరావతిలోని ఓ ప్రైవేటు యూనివర్సిటీలోని యువతకు ఇప్పటికే ఏఐ అకాడెమీ ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ ప్రారంభించినట్టు కాలిబో సంస్థ తెలియచేసింది. దీనిపై స్పందించిన సీఎం రాష్ట్రంలోని ఇతర విశ్వవిద్యాలయాల భాగస్వామ్యంతో యువతకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ప్రతిపాదించారు. విశాఖ మధురవాడలోని ఐటీ సెజ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని సీఎం చంద్రబాబు కాలిబో ఏఐ సంస్థను కోరారు. ఈ సమావేశంలో మంత్రులు టీజీ భరత్ హాజరయ్యారు.

# తెలంగాణలో రూ.6 వేల కోట్లతో రియాక్టర్ విద్యుత్ ప్లాంట్

## ఈఓఐ సమర్పించిన స్లోవాకియా సంస్థ న్యూక్లర్





**దావోస్,జనవరి 21 (వార్తాప్రభ) :** క్లీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) సమర్పించింది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక--2026 సమావేశాల సందర్భంగా, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డా. జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ , డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ , డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి , స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2047 నాటికి నెట్--జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సుస్థిర అభివృద్ధే తెలంగాణకు ప్రధానమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్ , భారత్‌కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఏర్పడింది. గరిష్ఠంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణ లో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోంది. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి విలువ 600 మిలియన్ యూరోలు (సుమారు రూ.6,000 కోట్లు).


# చట్టసభలకు రాని వారికి 'నో వర్క్ - నో పే'.. అవసరమైతే 'రైట్ టు రీకాల్'

- ఉత్తరప్రదేశ్ వేదికగా గౌరవ ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు సంచలన ప్రతిపాదన
- అసెంబ్లీకి రాని ఎమ్మెల్యేల తీరుపై తీవ్ర ఆవేదన



**(లక్నో/అమరావతి),జనవరి 21 (వార్తాప్రభ) :** చట్టసభలకు హాజరుకాని ప్రజాప్రతినిధులకు "నో వర్క్ - నో పే" పని లేకపోతే జీతం లేదు నిబంధనను వర్తింపజేయాలని ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ గౌరవ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు సంచలన ప్రతిపాదన చేశారు. ఒకవేళ అప్పటికీ తీరు మార్చుకోకపోతే, ప్రజలే వారిని వెనక్కి పిలిపించేలా "రైట్ టు రీకాల్" హక్కును కల్పించాలని లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. ఉత్తరప్రదేశ్‌లో జరుగుతున్న చట్ట సభల సభాపతుల 86వ అఖిల భారత మహాసభలో బుధవారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా "ప్రజలపట్ల శాసనవ్యవస్థ జవాబుదారీ తనం" అనే అంశంపై ఆయన ప్రసంగించారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభలో నెలకొన్న పరిస్థితులను ఉదహరిస్తూ గౌరవ స్పీకర్ ఆవేదన వ్యక్తం చేశారు. 2024 జూన్?లో ఎన్నికైనప్పటి నుంచి కొంతమంది సభ్యులు ఇప్పటివరకు ఒక్క రోజు కూడా సభకు హాజరు కాలేదని, కనీసం చర్చల్లో కూడా పాల్గొనలేదని ఆయన తెలిపారు. సభకు రాని సభ్యుల్లో ఎక్కువ మంది క్రమం తప్పకుండా వేతనాలు, భత్యాలు మాత్రం తీసుకుంటున్నారని, ఇది చాలా బాధాకరమైన విషయమని అన్నారు. ఇలాంటి అనైతిక ప్రవర్తన వల్ల ప్రజల దృష్టిలో చులకన అవుతామని పేర్కొన్నారు. సభకు హాజరుకాని వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రస్తుతం స్పష్టమైన నిబంధనలు లేనందున, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా దీనికి మార్గం చూపాలని అయ్యన్నపాత్రుడు గారు కోరారు. ఆయన ఈ సందర్భంగా రెండు ప్రధాన సూచనలు చేశారు.. ఉద్యోగులు విధులకు రాకపోతే జీతాలు కోత విధించినట్లే, సభకు రాని ప్రజాప్రతినిధులకు కూడా "నో వర్క్ - నో పే" నిబంధన అమలు చేయాలి. ప్రజాప్రతినిధులు తమ బాధ్యతను విస్మరిస్తే, రాజ్యాంగాన్ని లేదా ప్రజాప్రాతినిధ్య చట్టాన్ని సవరించి అయినా సరే.. వారిని వెనక్కి పిలిపించే "రైట్ టు రీకాల్" హక్కును ఓటర్లకు కల్పించాలి.

# మృతి చెందిన కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించి మాట నిలబెట్టుకున్న పవన్ కళ్యాణ్



**కృత్తివెన్ను,జనవరి 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బుధవారం పెడన నియోజకవర్గంలో పర్యటించారు. గత ఏడాది రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు చందు వీరవెంకట వసంత రాయలు కుటుంబాన్ని పరామర్శించి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మాట నిలుపుకున్నారు. పెడన నియోజకర్గం, కృత్తివెన్ను మండల పరిధిలోని పెదచందాల గ్రామంలోని వారి స్వగృహానికి వెళ్లి పవన్ కళ్యాణ్ నివాళులర్పించారు. మృతుని భార్య నాగ పుష్పావతి, కుమారుడు సీతారామరాజు, కుమార్తె జాహ్నవికి అండగా ఉంటామని తెలిపారు. బ్రెయిన్ డెడ్ అయిన పరిస్థితుల్లో వసంత రాయలు అవయవదానానికి ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరికీ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.పార్టీ తరపున క్రియాశీలక సభ్యులకు అందజేసే రూ.5 లక్షల బీమా చెక్కు పవన్ కళ్యాణ్ అందజేశారు. కుమార్తె జాహ్నవికి వినికిడి లోపంతోపాటు మాటలు రావని తెలుసుకుని, టీటీడీ శ్రవణం ప్రాజెక్టు నుంచి సాయం అందించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు కాగిత కృష్ణప్రసాద్, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, అవనిగడ్డ శాసన సభ్యులు మండలి బుద్ధప్రసాద్, కృష్ణా జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ జనసేన నాయకులు డీసీఎంస్ చైర్మన్ బంది రామకృష్ణ జనసేన జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రామకృష్ణ కొరియర్ శ్రీను దాసరి సత్యనారాయణ ఎల్వీఆర్ ఫౌండేషన్ చైర్మన్ లింగం నాగేశ్వరరావు పంచకర్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పిన్నెల్లి సంఘటనను వైసీపీ రాజకీయంగా వాడుకోవడం దారుణం

- వ్యక్తుల మధ్య సంఘటనకు రాజకీయ రంగు పులమటం హేయం
- వైసీపీ పార్టీ గ్రామాల్లో దుష్ట సంస్కృతికి తెరతీయడం దురదుష్టకరం
- వైసీపీ పాలనలో డోర్ డెలివరీ సంఘటనను రాష్ట్ర ప్రజలు మర్చిపోలేదన్నారు
- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి





**విజయవాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** పల్నాడు జిల్లా, పిన్నెల్లి గ్రామంలో జరిగిన దుర్ఘటనపై రాష్ట్ర గృహ నిర్మాణ ఉ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పబ్లిసిటీ సెల్ లో బుధవారం పాత్రికేయులతో మాట్లాడుతూ పల్నాడు జిల్లా పిన్నెల్లి గ్రామంలో సాల్మాన్, పేతురు అనే ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగత కక్షల వలన జరిగిన దుర్ఘటనను ఆసరా చేసుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్మోహన్ రెడ్డి రాజకీయ రంగు చల్లుతున్నారన్నారు. ఈ ఘటన పూర్తిగా వ్యక్తిగత కారణాల వల్ల సంభవించింది, ఏ రాజకీయ పార్టీకి సంబంధించినది కాదు, అయినా దానికి రాజకీయ రంగు పులమడం ఎంతో దారుణం. ఈ దుర్ఘటనను రాజకీయంగా దుర్వినియోగం చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శ్రీ నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో హైదరాబాద్లో మతఘర్షణలను ఉక్కుపాదంతో అణిచివేసిన చరిత్ర, యలసీమలో ఫ్యాక్షన్ రాజకీయాలను అరికట్టిన చరిత్ర ఉన్నదన్నారు. అంతేకాక, 2014 నుండి 2019 వరకు పిన్నెల్లి గ్రామం చాలా శాంతియుతంగా ఉందని, వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలోనే 2019 లో ఓ ఊరేగింపు సందర్భంగా సాల్మాన్ మరియు పేతూరు ల మధ్య వ్యక్తిగత తగాదాలు మొదలై, అవి ఈ దుర్ఘటనకు దారితీసిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పాలనలోనే పల్నాడులో అనేక రాజకీయ హత్యలు, దాడులు జరిగాయి, కొన్ని వందల కుటుంబాలు భయపడి గ్రామాలు వదిలి పారిపోవాల్సి వచ్చిన సంఘటనలు ఏర్పడ్డాయన్నారు. కోర్టు ఆదేశాల తర్వాత కూడా పోలీసులు సహకరించని పరిస్థితులు కూడా ఎదురయ్యాయన్నారు. జగన్మోహన్ రెడ్డి దళిత వర్గానికి చెందిన వారి పట్ల కపట ప్రేమను చూపుతున్నారు, వారు అధికారంలో ఉన్నప్పుడు దళితుల పట్ల జరిగే అన్యాయాలపట్ల మౌనం దాల్చి, అధికారం నుండి దూరమైన తర్వాత మాత్రమే "దళితులు మావాళ్లే" అని చెప్పుకోవడం ప్రారంభించారన్నారు. ఒక దళిత యువకుని హత్య చేసి, ఆ శవాన్ని కారు డిక్కీలో వేసుకుని ఇంటి దగ్గర 'డోర్ డెలివరీ' చేసిన నేరస్థుడిని వైఎస్సార్ కాంగ్రెస్ నాయకులు హీరోగా భావించి అందలం ఎక్కించిన సంఘటనను రాష్ట్ర ప్రజలు మరచిపోలేదన్నారు. కరోనా సమయంలో దళిత వర్గానికి చెందిన డాక్టర్ ఒకరు, మెడికల్ సిబ్బందికి మాస్కులు, గ్లవ్స్ సరఫరా చేయాలని, రోగులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేసినందుకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఆయనను మానసికంగా క్షోభకు గురి చేసిన సంఘటనను కూడా ప్రజలు మర్చిపోలేదన్నారు. చంద్రబాబు నాయుడు నాయకత్వంలో శాంతిభద్రతలు, చట్టం పాలనకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇటువంటి దుర్ఘటనలకు తావు ఉండదని, తెలుగుదేశం పార్టీ పరిపాలనలో ఎటువంటి దుర్ఘటన జరిగినా, అది తెలుగుదేశం పార్టీకి సంబంధించినదైనా లేకపోయినా, చట్టం తన పని చేసుకుంటుందని, పక్షపాతం లేకుండా న్యాయం జరుగుతుందన్నారు.


## దేవదాయ - ధర్మదాయ శాఖ

### చేపల చెరువు లీజు టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన

దేవదాయ - ధర్మదాయ శాఖ, కృష్ణాజిల్లా, నందివాడ (మండలం), పెదవిరివాడ గ్రామంలో గల శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానంనకు సర్వ సంపూర్ణ హక్కు భుక్తములుగా కలిగిన ఈ క్రింది పేర్కొన్న షెడ్యూలు దాఖలా మొత్తం య. 17-04 సెంట్ల చేపల చెరువులయందు చేపలు వేసి పెంచుకొనుటకుగాను లీజు లైసెన్స్ హక్కు ది. 29-1-2026 తేది నుండి ది. 28-01-2029 వరకు అనగా 3 సంవత్సరములు లీజు కాలపరిమితికి గాను ది. 29-1-2026 తేది గురువారం మధ్యాహ్నం 03:00 గంటలకు పెదవిరివాడ గ్రామంలో శ్రీ చెన్నకేశవస్వామి వారి దేవస్థానం నందు దేవదాయ శాఖ అధికారుల సమక్షంలో కార్యనిర్వహణాధికారిచే బహిరంగ వేలంపాట నిర్వహించబడును.

| వ.నెం. | చెరువు వున్న గ్రామము | ఆర్.ఎస్.నెం. | విస్తీర్ణం | ధరావత్తు | లీజు కాలము |
|---|---|---|---|---|---|
| 1. | పెదవిరివాడ | 150 | 11-62 | 50,000 | ది. 29- 1 -2026 నుండి |
| 2. | పెదవిరివాడ | 144/3 | 2-46 | 10,000 | ది. 28- 1 -2029 వరకు |
| 3. | పెదవిరివాడ | 143/2 | 2-96 | 10,000 | 3 సం॥లు |
| | | | **17-04** | | |

**ముఖ్యమైన షరతులు**

1. ఈ వేలంపాట దేవదాయ ధర్మాదాయ శాఖ అధికారుల ఉత్తర్వులకు లోబడి జరుగుచున్నది.
2. పాటను ఏ కారణంచేతనైన నిలుపుదల చేయుటకు వాయిదా వేయుటకు అధికారులకు అధికారము కలదు. రెవెన్యూ దేవదాయశాఖ జి.ఒ.నెం. 426 తేది. 9-11-2015 ప్రకారము ప్రతి సంవత్సరము 10% పెంపుదల ప్రకారము పాట మొత్తం చెల్లించు నిర్ణయం.
3. పాటదారుడు రూ. 50,000/-లు ధరావత్తుగా చెల్లించి రూ. 5,00,000/- కిమ్మత్తు గత ఏదైనా స్థిరాస్థి ఒరిజినల్ దస్తావేజులతో పాటు వారియొక్క ఆధార్ కార్డు నకలు సమర్పించి పాట పాల్గొను నిర్ణయం.
4. పాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుడు హెచ్చుపాట మొత్తమును చెల్లించి తగు రశీదు పొందు నిర్ణయం. అట్లు చేయని యెడల హెచ్చుపాట దారుని ధరావత్తు అపరాధ రుసుం క్రింద సంస్థ పేరున జమచేసుకొని తిరిగి వేలంపాట నిర్వహించబడును.
5. హెచ్చుపాటదారుడు ప్రతి సంవత్సరము ముందస్తుగా పాట మొత్తంను చెల్లించు నిర్ణయము.
6. పాట పూర్తి అయిన వెంటనే హెచ్చుపాటదారుని ధరావత్తు తప్ప మిగిలిన ధరావత్తు తప్ప మిగిలిన ధరావత్తులు తిరిగి ఇవ్వబడును. హెచ్చుపాటదారుడు రెవెన్యూ శిస్తును సంస్థ పేరున పాటదారే చెల్లించు నిర్ణయం.
7. సంస్థకు బకాయిలు వున్నవారు వేలం పాటనందు పాల్గొనుటకు అనర్హులు.

**మిగిలిన పాట షరతులు పాట కాలమందు తెలియపరచబడును.**

పెదవిరివాడ
తేది : 20-01-2026

**శ్రీ తాడిపత్రి సురేష్**
చైర్మన్ మరియు
ధర్మకర్తల మండలి సభ్యులు

ఇట్లు
**సం॥ కందుల వేణుగోపాలరావు,** బి.కాం.
కార్యనిర్వహణాధికారి,
నందివాడ



**IN THE COURT OF THE HON'BLE II ADDL. CIVIL JUDGE, (JUNIOR DIVISION) AT VIJAYAWADA**

O.S. No. 302/2020

BETWEEN :
IDBI BANK LTD.,
IRON CENTER BRANCH,
VIJAYAWADA. ... PLAINTIFF
AND
NELAPATLA NAGA RAJU ... DEFENDANT

TO
**Defendant** :-
Nelapatla Naga Raju, S/o. Appa Rao, Hindu, Aged 33 Years, Residing at Brahmin Street, Below Canara Bank Building, I Town, Vijayawada.

Please take Summons that the above Suit is filed against You and the same is posted on 13-02-2026 for Your appearance.

Therefore You are hereby directed to appear on 13-02-2026 at 10-30 A.M. either in Person or through Your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

(BY ORDER OF THE HONOURABLE COURT)

**MD. HAYAD** B.Com., B.L.,
ADVOCATE
# 41-9-18, L.R.K. Towers,
SF-2, 2nd Floor,
Ramalayam Street, Naidupeta,
Krishna Lanka, Vijayawada-13.
21-01-2026.



## దస్తావేజులు పోయినవి

ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ, కృష్ణలంక, రాణిగారితోట, డోరు నెం.41-29/4-85 కాపురస్తురాలు కొప్పోలు వేణుబాబు గారి భార్య కొప్పోలు శ్రీవాణి అనే నా పేరిట విజయవాడ అర్బన్ తహశీల్దారు గారు పటమట సబ్‌రిజిస్ట్రారు కార్యాలయంలో 1వ పుస్తకం, నెం.814/2009రుగా రిజిస్ట్రీ చేయించి యిచ్చిన కన్వేయన్స్ డీడ్ మరియు 6776/2010గా రిజిస్ట్రీ చేయించి యిచ్చిన రెక్టిఫికేషన్ డీడ్ ఒరిజినల్ దస్తావేజులతోపాటు మరికొన్ని కాగితములను తీసుకొని ఇంటి నుండి రాణిగారితోట సెంటర్‌లో జిరాక్సు తీయించు కొనుటకు వెళ్లు సందర్భంలో మార్గమధ్యంలో ది.15-01-2026వ తేదీన జారి పడిపోయినవి. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుట గానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియ జేయుచున్నాను.

సెల్ నెం.7207218888


# వార్తప్రభ క్యాలెండర్ ఆవిష్కరించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**హైదరాబాద్,జనవరి 21 (వార్తాప్రభ) :** ప్రజలకు ఎప్పటికప్పుడు సమాచారం అందించడంలో పత్రికలు కీలక పాత్ర పోషిస్తాయని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే వి నవీన్ యాదవ్ చేతుల మీదుగా వార్త ప్రభ క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్, ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ జాయింట్ సెక్రెటరీ బైకానీ శ్రీశైలం యాదవ్, మంతుర్తి రాజు యాదవ్, హైకోర్టు న్యాయవాది కాడవేణి నాగరాజు, బత్తుల శ్రీనివాస్, కృష్ణ, శీను తదితరులు పాల్గొన్నారు.

## చీఫ్ సెక్రటరీ విజయానంద్ ను కలిసిన గీతాగోవిందం సేవా సమితి నేతలు



**తిరుపతి, జనవరి 21 (వార్తాప్రభ) :** తిరుపతి కి విచ్చేసిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ని గీతా గోవిందం సేవా సమితి ట్రస్ట్ సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మరియు వారికి గీతా గోవిందం సేవా సమితి ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు గురించి వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్ట్ ప్రెసిడెంట్ బాలగుర్రప్ప యాదవ్, సెక్రటరీ కాకులూరు గుణశేఖర్ యాదవ్,ట్రెజర్ మధుసూదన్ ఆర్గనైజేషన్ సెక్రటరీ మునీంద్ర, జాయింట్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్ కార్యవర్గ సభ్యులు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## వాసన్ ఐ కేర్ లో ఉచిత కంటి పరీక్షలు సద్వినియోగం చేసుకోవాలి

-ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామారావు





**కాకినాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** 37వ జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా కాకినాడలోని వాసన్ ఐ కేర్ లో డ్రైవర్ల అందరికీ ఉచితంగా కంటి శుక్ల పరీక్షలు, శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు కాకినాడ ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.రామారావు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో సిఐ రామారావు మాట్లాడుతూ ఈ ఉచిత నేత్ర వైద్య సేవలు ఆటో , టాక్సీ , లారీ, ప్రైవేట్, ఆర్టీసీ, ట్రావెల్స్ బస్సు డ్రైవర్లు అందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేటి నుండి ఫిబ్రవరి 20వ తేదీ వరకు ఈ అవకాశం ఉంటుందని రామారావు తెలిపారు. పాత్రికేయుల సమావేశంలో వాసన్ ఐ కేర్ ఆసుపత్రి సెంట్రల్ మేనేజర్ స్వామి వందనం మాట్లాడుతూ భారత దేశంలో గల 180వాసన్ ఐ కేర్ సెంటర్లలో ఉచిత నేత్ర,శుక్లాం శస్త్రచికిత్సలు జరుగుతాయని అన్నారు.డాక్టర్ మణిమాల, డాక్టర్ శ్రీమౌనిక లు మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ శస్త్ర చికిత్సలు చేయడం జరిగిందని తెలిపారు.ఈ సమావేశంలో వాసన్ ఐ కేర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైద్యరంగంలో ఆయన ఆణిముత్యం



**ఎన్టీఆర్ జిల్లా తిరువూరు,జనవరి 21 (వార్తాప్రభ) :** ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన తిరువూరు పక్కల గ్రామాల ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందించడంలో ఆయన ఆణిముత్యము జయ కృష్ణ అధినేత డాక్టర్ పెనమల్లి నాగేశ్వరావు గారు డాక్టర్ గా ఈ ప్రాంత ప్రజల హృదయాలలో మంచి డాక్టర్ గా స్నేహితుడిగా బంధువుగా ఆత్మీయుడుగా స్థానం సంపాదించుకున్నారు ఆయన అందించే వైద్య సేవలు మరువలేనివి అని ఆయన చేత వైద్య సేవలు పొందినవారు ఆనంద వ్యక్తపరుస్తున్నారు.

## చెరువులోకి జారి మృతి చెందిన తిరువూరు గురుకుల పాఠశాల విద్యార్థి



**విస్సన్నపేట,జనవరి 21 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ముతరాసి పాలెం గ్రామానికి చెందిన తానంకి శ్రీ చరణ్ (13) నరసాపురం ఊర చెరువు కు కాలకృత్యాలు ముగించుకొని తిరిగి గట్టు ఎక్కే సమయంలో చెరువులోకి జారి మృతి చెందడం జరిగింది. వివరాలలోకి వెళితే తిరువూరు గురుకుల పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న విద్యార్థి సంక్రాంతి సెలవులకు తన జన్మస్థలమైన నరసాపురం గ్రామపంచాయతీ ముతరాశి పాలెం గ్రామానికి రావడం జరిగింది. ఉదయం బహిర్ భూమికి వెళ్ళిన సమయంలో ఈ దుర్ఘటన జరిగిందని చెరువులో ప్రొక్లైన్లతో మట్టితోకాలు జరపటం వలన కోపులు ఏర్పడ్డాయని స్థానికులు తెలియజేస్తున్నారు. రాష్ట్ర వైసీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి తానంకి రాంబాబు,సీనియర్ వైసిపి నాయకులు గణపతి రెడ్డి అల్లు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# గోనె సంచులకు భద్రత ఏది....?

- మైలవరం ఏ ఎం సి లో గన్నీ బ్యాగులను నిర్లక్ష్యంగా వదిలేసిన అధికారులు





**మైలవరం,జనవరి 21 (వార్తాప్రభ) :** రాజుల సొమ్ము రాళ్లపాలు అన్న విధంగా లక్షల రూపాయల ప్రజాధనం వెచ్చించి కొనుగోలు చేసిన గన్నీ బ్యాగులకు (గోనెసంచులు) ఎన్టీఆర్ జిల్లా మైలవరం వ్యవసాయ మార్కెట్ యార్డులో భద్రత లేకుండా పోయింది. సంబంధిత శాఖ అధికారుల నిర్లక్ష్యం, వ్యాపారుల అలసత్వం వల్ల గన్నీ బ్యాగులు నిరుపయోగంగా పడి ఉన్నాయి.వాటిని భద్రపరచాలన్న ఆలోచన అధికారులకు రాకపోవడం విడ్డూరంగా ఉందని రైతులు మాట్లాడుకోవడం విశేషం.ఖాళీ సంచుల మూటలను భద్రపరచకుండా మైలవరం ఏఎంసి లో ఒక మూలన వదిలేయడం ఏమిటని,గోనె సంచులను భద్రపరచాల్సిన బాధ్యత సివిల్ సప్లై అధికారులపై లేదా అని రైతులు ప్రశ్నిస్తున్నారు.

# రావూరి కుటుంబ విరాళం...

- అక్కపాలెంలో గ్రామదేవతల ప్రతిష్టకు ఘనంగా మద్దతు
- రూ.30,016 రూ విరాళం అందించిన రావూరి కుటుంబం...
- తిరువూరు మండలం అక్కపాలెం గ్రామంలో గ్రామదేవతల ప్రతిష్టా కార్యక్రమం.....



**తిరువూరు,జనవరి 21 (వార్తాప్రభ) :** ఈ పవిత్ర కార్యక్రమానికి గ్రామస్తుల నుంచి విశేషమైన సహకారం లభిస్తుండగా, రావూరి కుటుంబం ముందుకు వచ్చి రూ.30,016 రూ. విరాళంగా అందజేయడం ప్రశంసనీయంగా నిలిచింది. గ్రామంలో మార్చి నెల 6,7,8, తేదీల్లో జరుగుతున్న గ్రామదేవతలు బొడ్రాయి, ముత్యాలమ్మ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి రావూరి కోటయ్య కుమారులు రావూరి ప్రభాకర్, రావూరి నాగరాజు (అడ్వకేట్) తమ వంతుగా 30,016 రూ విరాళం అందజేశారు. గ్రామ సంప్రదాయాలు, ఆచారాలు నిలబెట్టే దిశగా గ్రామదేవతల ప్రతిష్టకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చినందుకు రావూరి కుటుంబానికి గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. ఇటువంటి కార్యక్రమాలకు ప్రజల సహకారం ఎంతో అవసరమని, రావూరి కుటుంబం చేసిన విరాళం ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు రావూరి కుటుంబానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ ఐక్యత, ఆధ్యాత్మికతను చాటిచెప్పే విధంగా ఈ ప్రతిష్టా కార్యక్రమం కొనసాగుతుండటం సంతోషకరమని వారు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలకు గ్రామస్తులంతా ఐక్యంగా సహకరించాలని కమిటీ కోరింది. గ్రామ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక విలువలను కాపాడే ఈ తరహా కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని స్థానికులు విశ్వసిస్తున్నారు.

# యాదవ కుటుంబ సభ్యులపై దాడి అమానుషం

- నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలి.
- యాదవ సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ డిమాండ్






**చీరాల,జనవరి 21 (వార్తాప్రభ) :** బాపట్ల జిల్లా, పర్చూరు నియోజకవర్గం లో యాదవ కుటుంబ సభ్యుల పై దాడి చేసిన కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులను తక్షణమే అరెస్ట్ చేసి రిమాండ్ కు పంపించి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు అత్యధిక ఓటు బ్యాంక్ ఉన్న యాదవ జాతికి అనేక హామీలు ఇచ్చే పార్టీ లు ఎన్నికల అనంతరం యాదవ కుటుంబ సభ్యుల పై దాడులు, యాదవుల ఇళ్లపై దాడులు చేయడం ను ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం తీవ్రంగా ఖండిస్తూశీదన్నారు. యాదవ కుటుంబ సభ్యుల పై అనేక దాడులు జరుగుతున్నఅప్పటికి ప్రభుత్వం ముద్దాయిలను కఠినశీగా శిక్షించక పోవడశీ ను ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం తీవ్రంగా పరిగణిస్తుందన్నారు. ఈ మేరకు డిఎస్పీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ మరియు మాజీ మండల పరిషత్ అధ్యక్షులు గవిని శ్రీనివాస్ యాదవ్ మరియు గంగా యాదవ తదితరులు డిఎస్పి దృష్టికి తీసుకువెళ్లారు. తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.

# బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ

**కాకినాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా జిల్లా, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిహెచ్ లక్ష్మి ఆదేశాలు మేరకు జిల్లా బాలల పరిరక్షణ సిబ్బంది కాకినాడ పరిసర ప్రాంతాలలో ఉన్న దేవాలయాలలో గల పురోహితులకు, మసీద్ లలోగల ఇమామ్ లకు బాల్య వివాహ ముక్త భారత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ మానవహారం చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి. హెచ్. వెంకట్రావు మాట్లాడుతూ బాల్య వివాహ ముక్త భారత్ కాంపెయిన్ ద్వారా 16 మార్చి 2026 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. దేశంలో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బాల్య వివాహ నిరోధ చట్టం 2006 ప్రకారం బాల్య వివాహాలు ఒక సాంఘిక దురాచారం, నేరమన్నారు. బాల్య వివాహాలనుండి బాలలను కాపాడాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడు పై ఉందని అన్నారు. బాల్య వివాహాలు బాలికల విద్య, రక్షణ, ఆరోగ్యం, అభివృద్ధికి ఆటంకమే కాకుండా వారి కలలను సాకారం చేసుకునే అవకాశాలను కూడా దూరం చేస్తుందన్నారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సాధ్యమైన ప్రతి ప్రయత్నం చేయాలన్నారు.



ఎక్కడైనా బాల్య వివాహాలు జరుతున్నట్లు సమాచారం తెలిసిన లేదా జరుగుతున్నట్లు చూసిన చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 పోలీస్ నెంబర్ 112 లేదా ఉమెన్ హెల్ప్ లైన్ 181 కి సమాధారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంరక్షణ అధికారి విజయ, కౌన్సిలర్ బి. దుర్గారాణి, క్రాప్ స్వచ్ఛంద సంస్థ, కుమారి, ఆలయ పురోహితులు, ఇమాములు పాల్గొన్నారు.

## డి పి ఆర్ టి యు ఎస్ ఎస్ సి స్టడీ మెటీరియల్ అందించిన మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి



**విస్సన్నపేట,జనవరి 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి ఉచిత స్టడీ మెటీరియల్ ను డి పి ఆర్ టి యు సేవాదళ్ సౌజన్యంతో ఎమ్మార్వో కే లక్ష్మి హెచ్ఎం శోభా లతలు విద్యార్థులకు అందించారు.గత 13 సంవత్సరాలుగా రాష్ట్రంలో డి పి ఆర్ టి యు సేవాదళ్ ఇస్తున్న స్టడీ మెటీరియల్ తక్కువ మార్కులు సాధించే విద్యార్థిని విద్యార్థులకు అత్యధిక శాతం మార్పులు సాధించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలుస్తుందన్నారు. విద్యార్థిని విద్యార్థులు ఇష్టంగా చదువుకొని చదువు చెప్పిన ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ హై స్కూల్ కు కన్నవారికి ఉన్న ఊరుకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి పి ఆర్ టి యు జిల్లా కార్యవర్గ సభ్యులు పి అనిల్ కుమార్, కోటేశ్వరమ్మ, జిల్లా డి పి ఆర్ టి యు అధ్యక్షులు పెండెం రామకృష్ణ, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు టి. శ్రీరామ్మూర్తి కే నరసింహారావు, పిడి రమేష్ పాల్గొన్నారు.

## మెరుగైన వైద్యం అందించండి.. జిల్లా వైద్యాధికారి



**కృత్తివెన్ను,జనవరి 21 (వార్తాప్రభ) :** గ్రామీణ ప్రాంతలలోని ప్రజల ఆరోగ్యస్థితి గతులపై వైద్యసిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా మెరుగైన వైద్యాన్ని అందించాలని కృష్ణాజిల్లా వైద్యాధికారి యుగంధర్ వైద్యసిబ్బందికి సూచించారు .సామాజిక తనిఖీలలో బాగంగా బుధవారం బంటుమిల్లి ,కృత్తివెన్ను మండలాల సరిహద్దులో ఉన్న చినపాండ్రాక ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కృష్ణాజిల్లా వైద్యాధికారి యుగంధర్ పరిశీలించారు .ప్రతిరోజు వచ్చు రోగుల నమోదు శాతాన్ని ,ఆసుపత్రిలో జరుగు ప్రసవాలను ,రోగులకు అందజేసే మందులను ,చుట్టుప్రక్కల పరిసరాలను పరిశీలించారు .అనంతరం వైద్యాధికారులు ,సిబ్బందితో మాట్లడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో అపరేషన్ లెకుండా ఎక్కువ సుఖ ప్రసవాలు జరేగేటట్లు చూడాలన్నారు .గ్రామీణ ప్రాంతాల లో ఎప్పటికప్పుడు సర్వేలు జరిపి జ్వరపీడితులు గుర్తించి మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సూర్యతేజ, సోనియా నారాయణన్ ,వైద్యసిబ్బంది పాల్గోన్నారు ..

## ఈ నెల 24 న రామచంద్రపురంలో జాబ్ మేళా

- రాయల్ ఎన్ఫీల్డ్, అపోలో టైర్స్ కంపెనీలలో జాబ్ అవకాశాలు



**రామచంద్రపురం,జనవరి 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిర్మూలన కోసం వారం వారం రామచంద్రపురం ఉపాధి భవన్ లో నిర్వహించే జాబ్ మేళాలో భాగంగా ఈ నెల 24 న శనివారం ఉదయం 10 గంటలకు జాబ్ మేళా నిర్వహించబడుతుందని మంత్రి కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. ఇందులో రాయల్ ఎన్ఫీల్డ్ కంపెనీలో లైన్ ఆపరేటర్ పోస్టులకు 2023 నుంచి 2024 వరకు డిగ్రీ అనగా బిఏ, బీఎస్సీ ,బీకాం, బి బి ఏ, ఐటిఐ మరియు బిటెక్ డిప్లమా లో ఆటోమొబైల్, మెకానికల్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ చదివిన 18 నుంచి 23 సంవత్సరాల పురుష అభ్యర్థులకు 18750 నుంచి 21 వేలు వేతనం వచ్చే విధంగా మరియు అపోలో టైర్స్ లో ప్రొడక్షన్ ఆపరేటర్ పోస్టులకు ఏదైనా డిగ్రీ, ఐటిఐ ఫిట్టర్ ,ఎలక్ట్రికల్, అభ్యర్థులకు డిప్లమా ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, డి ఎం ఈ చదివిన 18 నుంచి 24 సంవత్సరాల వారికి 17,500/- నుంచి 18,500/- వేల జీతంతో ఉద్యోగం చేసే విధంగా ఇంటర్వ్యూలు నిర్వహించబడుతున్నాయి.

## విద్యార్థులకు కళ్లజోళ్ళు పంపిణీ



**హనుమాన్ జంక్షన్,జనవరి 21 (వార్తాప్రభ) :** మానవ శరీరం ముఖ్యమైన నేత్ర ఆరోగ్యం (కంటి చూపు)పట్ల అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా విద్యార్థులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని లయన్స్ అధ్యక్షుడు పంచకర్ల రమేష్ చక్రవర్తి సూచించారు. బాపులపాడు హైస్కూల్ లో విద్యార్థులకు అవసరమైన కళ్లజోళ్లను బుధవారం ఎంఇఓ రాంబాలాసింగ్ చేతుల మీదుగా ఉచితంగా అందజేసారు. గత నెలలో విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన 12మంది విద్యార్థులకు కళ్ళజోళ్ళను ఉచితంగా అందజేసినట్లు అధ్యక్షుడు రమేష్ చక్రవర్తి వివరించారు. విద్యార్థులకు అవసరమైన వైద్య సేవల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా అందజేయడం అభినందనీయమని ఎంఇఓ రాంబాలాసింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం శ్రీనివాసరావు, కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి అక్కినేని రాఘవేంద్ర రావు, లయన్స్ ప్రతినిధులు నండూరి శర్మ, చలసాని వెంకటేశ్వరరావు, అక్కినేని శ్రీనివాస ఫణీంద్ర, కలపాల రంగారావు, చలపతి, ప్రసాద్ తదితరుల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ది విసన్నపేట మోటార్ ఫీల్డ్ యూనియన్ పరామర్శ



**విసన్నపేట,జనవరి 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని టిడిపి సీనియర్ నాయకులు నెక్కలపు శ్రీనివాసరావు ( డాబా శీను) అనారోగ్య కారణాలతో విశ్రాంతి తీసుకుంటున్న సమయంలో విస్సన్నపేట మోటార్ ఫీల్డ్ యూనియన్ నాయకులు పరామర్శించారు.

## ఉచిత స్టడీ మెటీరియల్ అందించిన డెమోక్రటిక్ పి ఆర్ టి యు



**విస్సన్నపేట,జనవరి 21 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని వేమిరెడ్డి పల్లె జిల్లా పరిషత్ హై స్కూల్ నందు పదవ తరగతి విద్యార్థులకు డి పి ఆర్ టి యు ఆధ్వర్యంలో టెన్త్ స్టడీ మెటీరియల్ ఉచితంగా అందించినట్లు సంబంధిత శాఖ అధ్యక్ష కార్యదర్శులు డి శ్రీరామమూర్తి కే నరసింహారావులు తెలియజేశారు. హై స్కూల్ ఎచ్ఎం రవి, ఉపాధ్యాయులు ధారా శ్రీనివాసరావు, ఇస్మాయిల్, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## "సత్యం వాసంశెట్టి ఫౌండేషన్"కు అరుదైన గౌరవం

- రాష్ట్ర గవర్నర్ "ఎట్ హోమ్" కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం



**రామచంద్రపురం/అమలాపురం, జనవరి 21 (వార్తాప్రభ) :** సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం గారికి అరుదైన గౌరవం దక్కింది. జనవరి 26 రిపబ్లిక్ డే(గణతంత్ర దినోత్సవం) ను పురస్కరించుకొని రాష్ట్ర గవర్నర్ లోక్ భవన్లో అదే రోజు సాయంత్రం 4:30 గంటలకు నిర్వహించే ఎట్ హోమ్ కార్యక్రమానికి హాజరుకావాలని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానం అందింది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ రావిరాల మహేష్ కుమార్ ద్వారా వాసంశెట్టి సత్యం కు ఆహ్వానం అందింది. సమాజానికి వివిధ రూపాల్లో సామాజిక సేవలు అందిస్తున్న వారిని గుర్తించి ఎట్ హోమ్ కార్యక్రమానికి ఆహ్వానించడం పరిపాటి. రామచంద్రపురం నియోజవర్గంలోనూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ద్వారా నిరుద్యోగ నిర్మూలన కోసం జాబ్ మేళాలు నిర్వహించడం, మహిళా సాధికారత దిశగా పలువృత్తి నైపుణ్య శిక్షణలు ఇచ్చి ఉపాధి కల్పించడం, నిరుపేద విద్యార్థులను దత్తత తీసుకొని చదివించడం, వృద్ధులు, వికలాంగులుకు ఆర్థిక సహాయం అందించడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంపులు వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎట్ హోం కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం అందుకున్న వాసంశెట్టి సత్యం ను కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అభినందించారు.

# ఘనంగా ముత్యాలమ్మ తల్లి... ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు.

**ప్రముఖులకు ఆహ్వానం పత్రికలు అందజేసిన చైర్మన్ బూడిద వెంకటేష్**





**జవహర్ నగర్ జనవరి 21: (వార్తాప్రభ)**బృహత్ మహానగర పరిధిలోని జవహర్ నగర్ మదర్ తెరిస్సా కాలనీలో కొలువైయున్న ముత్యాలమ్మ తల్లి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు గాను ఆలయ కమిటీ తీర్మానం చేసినందున జవహర్ నగర్ లోని వివిధ కాలనీల ప్రముఖులకు ఆలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రికలు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ బూడిద వెంకటేష్ మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి దీవెనలతో గత సంవత్సరం ప్రథమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని ఈ సంవత్సరం కూడా తల్లి ఆశీర్వచనంతో ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ సమయాసిత్తమైందని ఈ వేడుకలను స్వస్తిశ్రీ విశ్వాస నామ సంవత్సర మాఘశుద్ధ వసంత పంచమి శుక్రవారం 23వ తేదీన ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ తీర్మానించిందని తెలిపారు. ఆరోజు ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ ఎనిమిది గంటలకు గణపతి పూజ పుణ్యాహ వాచనం రబంధనము మూలతంత్ర జపాలు ఉదయం 10 గంటలకు హోవనము 11 గంటల 45 నిమిషాలకు పూర్ణాహుతి అమ్మవారికి కలశాభిషేకము 12 గంటల 15 నిమిషాలకు కుంభ ప్రోక్షణ 12:30 కు మహా నైవేద్యం హారతి మంత్రపుష్పం తీర్థ ప్రసాద వితరణ ఒంటిగంటకు అన్నదానము (బోనాలు) సాయంత్రం 6 గంటలకు ముత్యాల అమ్మవారి పల్లకి ఉత్సవం ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ ఆహ్వాన పత్రికలను బుధవారం ఆలయ చైర్మన్ బూడిద వెంకటేష్ తదితరులు జవహర్ నగర్ అడ్మిన్ ఎస్ఐ రాముకు, జవహర్ నగర్ లోని ప్రముఖులకు పెద్దలకు కారింగుల శంకర్ గౌడ్ తదితరులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మదర్ తెరిసా కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శివ సాయి ఆలయ నిర్మాణానికి లక్ష రూపాయల విరాళం

**మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఉదారత**



**కుత్బుల్లాపూర్ /దుండిగల్, జనవరి 21, (వార్తాప్రభ) :** ఆధ్యాత్మికతను, మన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాగిల్లాపూర్ లోని శ్రీ శివ సాయి దేవాలయం నిర్మాణ కమిటీ సభ్యులు ఆయనను కలిసి ఆలయ నిర్మాణ పురోగతిని వివరించారు. ఆలయ కమిటీ విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి, తన వంతు సహాయంగా ఒక లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆలయ నిర్మాణానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... మన సంస్కృతి, సాంప్రదాయాలకు దేవాలయాలే నిలయాలని, అటువంటి దేవాలయాల అభివృద్ధిలో భాగస్వామిని కావడం సంతోషంగా ఉందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సుధాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాండు, కుమార్, శ్రీను, నర్సింహా, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బాలాపూర్ ధర్మ రక్షణ సభకు భారీగా తరలిరండి

**ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి.**



**ఎల్బీనగర్/వార్త ప్రభ (జనవరి 21):** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో గణేష్ సేన ఆధ్వర్యంలో ఈనెల 24న బాలాపూర్‌లో నిర్వహించనున్న ధర్మరక్షణ సభను విజయవంతం చేయాలని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పిలుపునిచ్చారు. లెక్చరర్స్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో కాలనీవాసులతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భాగ్యనగర్ నుంచి పెద్ద సంఖ్యలో హిందువులు పాల్గొనాలని అన్నారు. ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు శాంతియుతంగా శక్తి ప్రదర్శన చేయాలని కోరారు.

# 20వ డివిజన్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం!!

- పారిశుధ్య మెరుగుదలకు మొదటి ప్రాధాన్యత
- ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా
- నిరంతరం డివిజన్ అభివృద్ధి కోసం పాటుపడతా
- బీజేపీ కార్పోరేటర్ అభ్యర్థి కొమ్ము గట్టయ్య యాదవ్



**పెద్దపల్లి/ 8వ కాలనీ: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**20వ డివిజన్ అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అని ఆ డివిజన్ బీజేపీ కార్పోరేటర్ అభ్యర్థి కొమ్ము గట్టయ్య యాదవ్ అన్నారు. ఈ మేరకు బుధవారం డివిజన్లోని ప్రజలను కలిసి ఓటును అభ్యర్థిస్తూ తన విజన్ తెలియజేశారు. తనని కార్పోరేటరుగా గెలిపిస్తే డివిజనులో పారిశుధ్య మెరుగుదలకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు. నిరంతరం డివిజన్ అభివృద్ధి కోసం పాటుపడతా అని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా అని చెప్పారు. న్యూ మారేడుపాక ఎస్సీ కాలనీలో అంతర్గత రోడ్ల నిర్మాణం కోసం కృషి చేస్తా అని రెడ్డి కాలనీ అలాగే గోపాల్ నగర్ ప్రాంతాల్లోని పార్కుల అభివృద్ధి, భద్రత కోసం సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. గత పాలకులు డివిజన్ అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని, ముఖ్యంగా ఎస్సీ కాలనీలు వెనుకబడిన ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కరువయ్యాయని విమర్శించారు. కమలంc గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని బిజెపి అభ్యర్థి కొమ్ము గట్టయ్య ప్రజలను విజ్ఞప్తి చేశారు.

# నియోజకవర్గ అభివృద్ధికి శ్రయ శక్తుల కృషి చేస్తా

**ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జనవరి 21 (వార్తాప్రభ):**హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ 5 ఫేస్ కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణం కొరకు ఏర్పాటుకు 10,00,000/- పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో ( ఎస్ డి ఎఫ్ ఫండ్స్ నిధులతో ) నిర్మించడానికి గాను నిధుల మంజూరి కొరకు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి పంపిన మంజూరి పత్రాలను సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ఆధ్వర్యంలో జనప్రియ 5 ఫేస్ కాలనీ అసోసియేషన్ సభ్యులకు పిఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అందచేశారు. ఈ సందర్భంగా పిఏసీ చైర్మన్ గాంధీ మాట్లాడుతూ జనప్రియ 5 ఫేస్ కాలనీ లో అభివృద్ధి లో భాగంగా కాలనీ అసోసియేషన్ సభ్యుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో కమ్యూనిటీ హాల్ నిర్మాణము కొరకు ఎస్ డిఎఫ్ ఫండ్స్ ద్వారా మొత్తము 10,00,000/- పది లక్షల రూపాయల ఎమ్మెల్యే (ఎస్ డి ఎఫ్ ఫండ్స్ ) నుండి మంజూరి చేయవలసిందిగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి ప్రతిపాదనలు పంపడం జరిగినది అని,నిధులు మంజూరు కాగానే కమ్యూనిటీ హాల్ ను త్వరితగతిన నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని,చిన్న చిన్న సమావేశాలు,సభలు,ఫంక్షన్ లు నిర్వహించుకునేందుకు వీలుగా కమ్యూనిటీ హాల్ ను నిర్మించేందుకు సంతోషంగా ఉందన్నారు.జనప్రియ 5 ఫేస్ కాలనీ అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తానని,మరిన్ని నిధులు కేటాయించడానికి సిద్ధం అని,ఏ చిన్న సమస్య వచ్చిన తన దృష్టికి వచ్చిన పరిష్కరిస్తానని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.హఫీజ్ పేట్ డివిజన్ మరియు నియోజకవర్గ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తానని పిఏసీ చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ మరియు జనప్రియ 5 ఫేస్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# మెరిసిన లింగాపూర్ ఆదర్శ విద్యార్థులు!!

- సోషల్ టాలెంట్ టెస్ట్‌లో జయకేతనం
- గురువుల కృషి.. విద్యార్థుల పట్టుదలతో ఫస్ట్, సెకండ్
- విజేతలను అభినందించిన ప్రిన్సిపల్ పి.సదానందం





**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**అంతర్గాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించిన మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్ట్‌లో లింగాపూర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన ఈ పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకుని పాఠశాల గర్వించేలా చేశారు. పోటీల్లో రా రీగా తలపడి టి.జెష్వంత్ (53 మార్కులు), కే.రేవంత్(47 మార్కులు) విజేతలుగా నిలిచారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను పోటీలకు సమర్థవంతంగా సిద్ధం చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ ప్రత్యేకంగా మెచ్చుకున్నారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, విద్యార్థుల కఠోర శ్రమ వల్లే ఈ విజయం సాధ్యమైందని కొనియాడారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులు, ఇదే ఉత్సాహంతో జిల్లా స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి ముందంజలో నిలవాలి అని ఆకాంక్షించారు. మండల స్థాయిలో ప్రతిభ చాటిన మన విద్యార్థులు, ఇదే ఉత్సాహంతో జిల్లా స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించి ముందంజలో నిలవాలి. ఈ విజయం పట్ల పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం అలాగే తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# సింగరేణిలో టెండర్ల మాయాజాలం!!

- టెండర్ల దోపిడీపై సీబీఐ దర్యాప్తు చేయాలి
- సింగరేణిని ఏటీఎంగా మార్చిన ప్రభుత్వం
- టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి
- నిబంధనలు తుంగలో తొక్కి కాంట్రాక్టర్లకు కాసుల వర్షం
- కేసీఆర్ హయాంలో సురక్షితంగా ఉన్న సింగరేణి
- మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్









**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**సింగరేణి సంస్థను కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా మార్చుకుని, టెండర్ల పేరుతో భారీ దోపిడీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ టీబీజీకేఎస్ అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మండిపడ్డారు. ఈ మేరకు బుధవారం సింగరేణి ఆర్జీవన్ జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన చేపట్టి మీడియాతో మాట్లాడారు. గతంలో మైనస్ 20 శాతానికి కోట్ చేసిన టెండర్లను, కాంగ్రెస్ ప్రభుత్వం పర్సంటేజీల కోసం ప్లస్ 10 శాతానికి పెంచి సంస్థ సొమ్మును లూటీ చేస్తోంది అని సొంత అనుయాయులకు లాభం చేకూర్చేందుకు సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ అనే నిబంధన తెచ్చి కుంభకోణానికి తెరలేపారు అని తీవ్ర ఆరోపణలు చేశారు. నిబంధనలు తుంగలో తొక్కి కాంట్రాక్టర్లకు కాసుల వర్షం కురిపిస్తున్న ఈ వ్యవహారంపై సీబీఐతో విచారణ జరిపించి, బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ హయాంలో సింగరేణి సురక్షితంగా ఉండేదని, ప్రస్తుతం జరుగుతున్న దోపిడీపై కార్మికులు పోరాడాలని వారు పిలుపునిచ్చారు.

# పురపాలక ఎన్నికల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలి

**ములుగు. జనవరి:21 (వార్తాప్రభ ప్రతినిధి)**పురపాలక ఎన్నికల నిర్వహణకు జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేసి సంసిద్ధంగా ఉండాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు.మున్సిపల్ ఎన్నికల సన్నద్ధత పై రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్, జిల్లా కలెక్టర్ లతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ త్వరలో కమిషన్ విడుదల చేస్తుందని, షెడ్యూల్ రాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు, పులపాలక ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, నామినేషన్ పరిశీలన, పోలింగ్ నిర్వహణ కౌంటింగ్ కు అవసరమైన అన్ని ఏర్పాట్లు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ను నియమించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద వెబ్ కాస్టింగ్ సౌకర్యం ఉండాలని, ప్రతి పోలింగ్ కేంద్రం బయట సిసి కేమేరా తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సోషల్ ఎలిమెంట్స్ ను బైండోవర్ చేయాలని అన్నారు.

# వార్తా ప్రభ హైదరాబాద్

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత!!

**ఎఐ మనోహర్**



**పెద్దపల్లి/ గోదావరిఖని: జనవరి 21 (వార్తాప్రభ ప్రతినిధి)**రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని గోదావరిఖని ఎసచవతీతీచ మనోహర్ పిలుపునిచ్చారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా బుధవారం మార్కండేయ కాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసచవతీతీచ మాట్లాడుతూ..... విద్యార్థులు చిన్న వయసు నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కార్లలో సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని సూచించారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రాణాంతకమని హెచ్చరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం, మొబైల్ ఫోన్ డ్రైవింగ్ నివారించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అధికారుల సహకారంతో ప్రజా సమస్యల పరిష్కరించే పనిలో బిజెపి నేత గణేష్ ముదిరాజ్



**శేరిలింగంపల్లి,జనవరి 21 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనీ పాత ఉమ్మడి మియాపూర్ డివిజన్ లో పలు సమస్యలను బిజెపి సీనియర్ నాయకుడు గుండె గణేష్ ముదిరాజ్ అధికారుల సహకారంతో పరిష్కరిస్తున్నారు. హెచ్ ఎం టి నుండి జెపి నగర్ వెళ్ళే దారిలో మ్యాన్ ల్స్ మూతలు పగిలి పోవడంతో వాహనాల రాకపోకలకు,ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయమై సర్కిల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించి,మ్యాన్ ల్స్ మూతలు దగ్గర ఉండి గణేష్ ముదిరాజ్ గణేష్ ముదిరాజ్ వేయించారు. .ప్రజలు ఇబ్బందులు పడకూడదనే సదుద్దేశంతోనే ఈ పనులు చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.అధికారులు సహకారంతో మరిన్ని ప్రజలకు ఉపయోగ పడే పనులు చేయొచ్చని ఆయన పేర్కొన్నారు.ఇప్పటి వరకూ అధికారులు బాగా సహకరిస్తున్నారని,కొన్ని సందర్భాల్లో పనులు ఆలస్యం అయినప్పటికీ తమ పార్టీ నాయకుల సహకారంతో సమస్యలు పరిష్కరించుకుంటున్నామని, ఇదే స్పూర్తి తో ముందుకు వెళ్తున్నట్లు పేర్కొన్నాడు.ఈ సందర్భంగా అధికారులకు గుండె గణేష్ ముదిరాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఎగడపల్లికి జూనియర్ కాలేజీ మంజూరు చేయాలి

**నామినేటెడ్ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**డిప్యూటీ సీఎంకు మాజీ జెడ్పిటిసి తాటిపర్తి శోభారాణి వినతి**

**జగిత్యాల, జనవరి 21 (వార్తాప్రభ):**జగిత్యాల జిల్లా పెగడపల్లి మండల కేంద్రానికి ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు చేయాలనీ మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ జెడ్పిటిసి తాటిపర్తి శోభారాణి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ను కోరారు.ధర్మపురిలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కోసం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆహ్వానం మేరకు బుధవారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రాగ ఆయనను కలిసిన శోభారాణి ఈ మేరకు వినతిపత్రం అందజేశారు.పెగడపల్లి మండలంలో వివిధ పాఠశాలల్లో చదివి పదవతరగతి పాసైన విద్యార్థులు ఇంటర్మీడియేట్ చదవడానికి జగిత్యాల, మల్యాల ప్రాంతాలకు వెళ్లి చదువుకోవడం ఇబ్బందిగా ఉన్నదని, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వచ్చే విద్యాసంవత్సరంలో జూనియర్ కాలేజీ మంజూరు చేయాలనీ డిప్యూటీ సీఎం కు మంత్రి లక్ష్మణ్ కుమార్ సమక్షంలో శోభారాణి విజ్ఞప్తి చేశారు.అలాగే కష్టకాలంలో, అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ, పార్టీ పటిష్టతకు పాటుపడుతున్న సీనియర్ మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు ప్రభుత్వ నామినేటెడ్ పదవులతో ప్రాధాన్యత ఇవ్వాలని శోభారాణి డిప్యూటీ సీఎం కు వినతిపత్రం అందజేశారు.తాను పెగడపల్లి జెడ్పిటిసిగా,బతికేపల్లి సర్పంచ్ గా, నా భర్త కరుణాకర్ రెడ్డి బతికేపల్లి సర్పంచ్,పెగడపల్లి ఎంపిపిగా పనిచేసి అభివృద్దె ధ్యేయంగా పనిచేయడమే కాకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేశామని,నాలాగా మహిళలు ఎందరో పార్టీ కోసం కష్టపడుతున్నారని వారికి నామినేటెడ్ పదవులతో భర్తీ చేసి తగిన గుర్తింపునివ్వాలని భట్టివిక్రమార్కకు వివరించారు.ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం పాటుపడుతున్నామని ఈసారి నాలాంటి మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లకు అవకాశం కల్పించాలని డిప్యూటీ సీఎం కోరగా ఆయన సానుకూలంగా స్పందించారాని శోభారాణి తెలిపారు.

# ఎడిటోరియల్

## బీజేపీ అధ్యక్షులకు ప్రధాని యోగం లేదా ?


సాధారణంగా ఏ పార్టీకైనా అధ్యక్షుడు సర్వ సత్తాక అధికారిగా ఉంటారు. ఆ పార్టీ కనుక అధికారంలోకి వస్తే అధ్యక్షుడే ప్రధాని లేదా ముఖ్యమంత్రి వంటి అధికారిక హోదాలోకి సహజంగానే వెళ్తారు. కాంగ్రెస్ లో చూసుకుంటే అధ్యక్షుడుగా గాంధీ వంశీకులే ఉంటారు. వారే ప్రధాని పదవిలోకి వస్తారు. ఇక ఏ ఇతర పార్టీలలో అయినా అధ్యక్షులే పవర్ ఫుల్ గా ఉంటారు. బీజేపీలో చూసుకుంటే దిగువ స్థాయి కార్యకర్త అధ్యక్షుడు అవుతున్నారు. అంత వరకూ బాగానే ఉంది, కానీ అధ్యక్షులుగా పనిచేసి పార్టీ మొత్తం మీద నియంత్రణ సాధించి ఆ పార్టీని విజయపథంలో నడిపించిన వారు అనంతర కాలంలో ప్రధాని వంటి కీలక పదవిలోకి వెళ్తున్నారా అంటే జవాబు లేదు అని వస్తోంది. ఇదిలా ఉంటే క బీజేపీలో 12 మంది అధ్యక్షుడు అయ్యారు. నితిన్ నబీన్ కొత్త ప్రెసిడెంట్ గా ఉన్నారు. వీరిలో వాజ్ పేయి తప్పించి ఎవరూ ప్రధాని యోగాన్ని అందుకోలేదు. బీజేపీలో కానీ అంతకు ముందు జన సంఘ్ లో కానీ అటల్ బిహారీ వాజ్ పేయి అధ్యక్ష బాధ్యతలు నిర్వహించారు. ఆయన ఒక్కరు మాత్రం తరువాత కాలంలో ప్రధాని పదవిని నిర్వహించారు. 1998 నుంచి 2004 దాకా ఆరేళ్ళ పాటు వాజ్ పేయి దేశానికి ప్రధానిగా సేవలు అందించారు. ఇక ఆయన తరువాత ఎల్ కే అద్వానీ బీజేపీకి ఎన్నో సార్లు అధ్యక్షుడిగా పనిచేసి పార్టీ గ్రాఫ్ పెంచినా కూడా ఉప ప్రధాని దగ్గరే ఆగిపోయారు. ప్రధాని పీఠం ఆయనను వరించలేదు, ఇక సమర్ధ నేతలుగా గుర్తింపు పొందిన రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీ, వెంకయ్యనాయుడు, మురళీ మనోహర్ జోషీ వంటి వారు ప్రధాని పీఠానికి బహు దూరంగానే ఉన్నారు. కేంద్ర మంత్రుల హోదాతోనే వారు సరిపుచ్చుకున్నారు. వీరిలో వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి పదవిని చేపట్టి పదవీ విరమణ చేశారు. ఇక నరేంద్ర మోడీ విషయం తీసుకుంటే ఆయన బీజేపీకి అధ్యక్షుడిగా పని చేయలేదు, ఆయన బీజేపీలో జాతీయ ప్రధాన కార్యదర్శిగా మాత్రమే ఉన్నారు. ఆయన గుజరాత్ లో కూడా పార్టీ అధ్యక్ష బాధ్యతలు ఎపుడూ చేపట్టింది లేదు, కానీ ఆయన ఏకంగా పుష్కర కాలంగా దేశానికి ప్రధానిగా కొనసాగుతూ వస్తున్నారు. ఒక విధంగా చూస్తే అధ్యక్ష పదవికీ ప్రధాని సీటుకూ ఏ మాత్రం సంబంధం లేదు అని చెప్పడానికి మోడీని ఒక ఉదాహరణగా చెప్పాల్సి ఉంటుందని అంటున్నారు. మోడీ అత్యంత ప్రజాదరణ కలిగిన నేతగా ఉన్నారు. వాగ్ధాటితో పాటు పదునైన వ్యూహాలు అన్నీ కలసి ఆయనను శక్తివంతమైన నేతగా బీజేపీలో నిలబెట్టాయని అంటున్నారు. అందుకే ఆయన బీజేపీలో ప్రత్యేకంగానే ఉన్నారని అంటున్నారు. ఆయన బీజేపీలో అధ్యక్ష స్థానం మాత్రం ఎపుడూ కోరుకోలేదా లేదా ఆయనకు ఆ అవకాశం రాలేదా అన్నది తెలియదు కానీ ఏకంగా ప్రధాని పీఠమే ఆయనను వరించింది. ఇక జన సంఘ్ ని స్థాపించిన డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ తో సహా అనేక మంది నాయకులు అధ్యక్ష స్థానాన్ని అధిరోహించినా ఎవరూ అధికార కేంద్రాలకు దూరంగానే ఉంటూ వచ్చారు కానీ పదవులు అందుకోలేదు, మొత్తం మీద చూస్తే బీజేపీ తేడా గలిగిన పార్టీగా చెప్పుకుంటారు. అధ్యక్షులకు ప్రధాని యోగం పట్టకపోవడం కూడా ఒక తేడాగా ప్రత్యేకతగా చూడాల్సి ఉంటుందేమో అన్నది కూడా చర్చగా ఉంది.

## పవన్‌కల్యాణ్ పర్యటనపై పరిశీలన



**పల్నాడు జిల్లా, జనవరి 21** (వార్తా ప్రభ ప్రతినిధి) ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పల్నాడు జిల్లా పర్యటన నేపథ్యంలో కోటప్పకొండ పరిసర ప్రాంతాల్లో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా మంగళశారం పరిశీలించారు. తన పర్యటనలో భాగంగా పవన్ కల్యాణ్ గురువారం కోటప్పకొండ-కొత్తపాలెం రోడ్డు మార్గాన్ని పవన్ కళ్యాణ్ ప్రారంభించనున్నారు. అనంతరం కోటప్పకొండ తిరునాళ్ల ఏర్పాట్లను సమీక్షించి, త్రికోటేశ్వరున్ని దర్శించుకుంటారని కలెక్టర్ తెలిపారు. పరిశీలనలో ఎస్పి కృష్ణారావు, జాయింట్ కలెక్టర్ సంజనా సింహా, డిఆర్ఓ మురళి, జిల్లా అటవీ శాఖా ధికారి కృష్ణప్రియ, ఆర్డిఒ కె.మధులత, తహశీల్ధార్ కె.వేణు గోపాలరావు పాల్గొన్నారు.

## సూక్తి ముక్తావళి



పెద్దలను అపహాస్యము
పిల్లలను అవమానము
ఎన్నడూ చేయరాదు
చిన్నచూపు చూడరాదు
సదనంలో వనితలను
వదనంలో నగవులను
ఉన్నతంగా చూడాలి
కడుపునింపు రైతులను
కన్నవారి ప్రేమలను
వారి నీతి సూక్తులను
స్వీకరిస్తే బ్రతుకున
కోకొల్లలే లాభములు
కాంతులీను దీపంలా
పరిమళాల ధూపంలా
ఉండాలోయ్! అందరూ
నింగిలో హరివిల్లులా

**-గద్వాల సోమన్న,**
గణితోపాధ్యాయుడు, ఎమ్మిగనూరు, సెల్:996641458O

# సైబర్ నేరాలపై అప్రమత్తం గా ఉండాలి

**- జిల్లా ఎస్పీ వి విద్యాసాగర్ నాయుడు.**



**మచిలీపట్నం** జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) కృష్ణా జిల్లా ప్రజలకు సైబర్ నేరాల పట్ల పూర్తి అవగాహన పెంపొందించేల కృష్ణా జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు ఆధ్వర్యంలో సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పై అవగాహన ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించడానికి పాంప్లెట్ల ను గోడపత్రికలను, అలానే లఘు చిత్రాలను ప్రదర్శించి విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. ఎం పరివాహన్/ఆర్టీవో చలానా ఇలా వస్తున్న వాట్సప్ మెసేజ్ లపై అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలను కోరారు. వాట్సాప్ లో వస్తున్న నకిలీ లింకులు , ఏపీకే ఫైల్ ల పట్ల జాగ్రత్తని విస్మరిస్తే, ఆర్థిక ముప్పు తప్పదు అని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. మీ వాహనంపై ఎంత చలానా ఉంది, ఆన్లైన్ ద్వారా చలానాను పే చేయాలంటే ఈ లింకును క్లిక్ చేయండి అంటూ వస్తున్న ఏపీకే ఫైల్స్ తో వస్తున్న వాట్సప్ సందేశాలను క్లిక్ చేయవద్దు అని తెలిపారు. ఏపీకే ఫైల్స్ ను డౌన్లోడ్ చేసుకున్నట్లయితే మీ మొబైల్ ఫోన్ సైబర్ నేరగాళ్ల ఆధీనంలోకి వెళ్లిపోయినట్లే అని అన్నారు. ఫోన్లో ఇన్స్టాల్ అయిన మాల్వేర్ ద్వారా సైబర్ నేరగాళ్లు మీకు తెలియకుండానే హ్యాక్ అయ్యి మీ బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి లు వ్యక్తిగత సమాచారం పుష్కరించే అవకాశం ఉందని అన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండండి. సైబర్ నేరానికి గురైతే వెంటనే 1930 హెల్ప్ లైన్ నెంబర్ కు కాల్ చేసి తక్షణ సహాయం పొందాలని కోరారు.

# సీనియర్ అసిస్టెంట్లకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లుగా ప్రమోషన్ ఉత్తర్వులు

**మచిలీపట్నం** జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)కృష్ణా జిల్లా పరిషత్ చైర్పర్సన్ ఉప్పల హారిక జిల్లా పరిషత్ కార్యాలయాల్లో పనిచేయుచున్న 7 మంది సీనియర్ అసిస్టెంట్లకు ప్రమోషన్ ఇచ్చిన ఉత్తర్వులు సిబ్బందికి అందించారు. సురేష్ కుమార్ పమిడిముక్కల మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ నుండి మొవ్వ మండలం అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతి, జగదీష్ కుమార్ పి ఐ యు డివిజన్, కంచికచర్ల మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతిను, గన్నవరం మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ గా ఉన్న దమయంతి చాట్రాయి మండల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా మచిలీపట్నం డివిజన్ కు చెందిన కృష్ణ బాబు ను కృత్తివెన్ను మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా , సునీత పిఐయు డివిజన్ విజయవాడ సీనియర్ అసిస్టెంట్ నుండి జిల్లా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా దుర్గా మల్లేశ్వరి సీనియర్ అసిస్టెంట్ కంచికచర్ల గా ఉన్న వీరులపాడు మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా సాయి గోపాల్ జిల్లా పరిషత్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ గా ఉన్న గన్నవరం మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ గా పదోన్నతులు కల్పించి ఉత్తర్వులను సిబ్బందికి అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కన్నమ నాయుడు, ఉపముఖ్య కార్యనిర్వాహణాధికారి ఆనంద్ కుమార్ , పరిపాలనాధికారి తేజస్వి , జిల్లా పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అమ్మవారి నగర సంకీర్తన జ్యోతి కార్యక్రమం





**జగ్గయ్యపేట జనవరి 21 (వార్తా ప్రభ)** పట్టణంలోని శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి గోపయ్య స్వాముల దీ గురు స్వామీ రంగుల శీను భక్త బృందం ఆధ్వర్యంలో మంగళవారం నాడు అమ్మవారి నగర సంకీర్తన జ్యోతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు మర్రిబోయిన సూరి బాబు ప్రారంభించారు. పట్టణంలోని దీ స్వాములే కాకుండా చుట్టుపక్క గ్రామాల దీక్ష స్వాములు పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. దీక్ష తీసుకున్న ప్రతి స్వామి శ్రీ గోపయ్య సమేత లక్ష్మీ తిరుపతమ్మ తల్లిని జ్యోతి స్వరూపంగా భావించి అఖండ దీపాన్ని పట్టణంలో ఊరేగింపుగా నిర్వహించారు. అనంతరం దీక్ష స్వాములకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగుల శ్రీను గురు స్వామి, కావేటి రాంబాబు స్వామి, గడ్డం రాంబాబు యాదవ్ స్వామి, భాస్కర్ స్వామి, గ్రామాల దీక్ష గురు స్వాములు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో 'ఆధ్యాత్మికతతో కర్తవ్య నిర్వహణ' అంశంపై స్ఫూర్తిదాయక ప్రసంగం





**తిరుపతి** : జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి, హైదరాబాద్‌కు చెందిన విజ్డమ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'ఆధ్యాత్మికతతో కర్తవ్య నిర్వహణః అనే అంశంపై బుధవారం ఉదయం శ్రీసిటీలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ తత్వవేత్త వినయ్ జీ స్ఫూర్తిదాయక ప్రసంగం చేయగా, పలువురు పరిశ్రమల ఉద్యోగులు, విద్యావేత్తలు, స్థానిక ప్రజలు పాల్గొని ఆధునిక జీవనంలో ఆధ్యాత్మికత ఆవశ్యకతపై తగు అవగాహన పొందారు. స్థానిక బీరోలెక్స్ పరిశ్రమ మేనేజింగ్ డైరెక్టర్ వై.శ్రీనివాస్ రెడ్డి అతిథిని పరిచయం చేసి, వినయ్ జీ బోధనలపై తన వ్యక్తిగత అనుభవాలను పంచుకున్నారు. వినయ్ జీ తన ప్రసంగంలో భగవద్గీత ఆధారంగా ఆధునిక ఉద్యోగ జీవనంలో ఆధ్యాత్మికత ప్రాముఖ్యతను వివరించారు. ఫలితాలను ఆశించకుండా కర్తవ్య నిర్వహణ చేయడం, జయాపజయాల పట్ల నిశ్చల భావన కలిగి ఉండటం ద్వారా పని మరింత అర్థవంతంగా మారుతుందని తెలిపారు. కర్మయోగం ద్వారా నైతిక నాయకత్వం, ఆత్మ నియంత్రణ, మానసిక స్థైర్యం సాధ్యమవుతాయని వివరించారు. రాజస, తమస, సాత్విక గుణాలపై విశ్లేషన, సోదాహరణ ప్రసంగంతో ఆకట్టుకున్నారు. ఆత్మ నియంత్రణ ప్రాముఖ్యతను ప్రస్తావిస్తూ, నిరర్థక విషయాలపై దృష్టి పెట్టకుండా, జాగరూకతతో ఉద్దేశ్యపూర్వకమైన కార్యాచరణను ఆచరించమని సభికులను ప్రేరేపించారు. చివరగా కర్తవ్య నిర్వహణలో ఆధ్యాత్మికత అనేది పూర్తిగా జ్ఞాన ఆధారిత చర్య అని ఆయన నిర్ధారించారు. తమ ఆహ్వానం మేరకు శ్రీసిటీ విచ్చేసి విలువైన ప్రసంగం చేసిన వినయ్ జీకి శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం పరిశ్రమల వర్గాలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు ఉత్సాహంగా పాల్గొని, వ్యాపార నిర్వహణ, వ్యక్తిగత అభివృద్ధిలో ఆధ్యాత్మికతను ఎలా అమలు చేయాలన్న అంశాలపై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం వ్యక్తిగత శ్రేయస్సు, సంస్థల పనితీరు మెరుగుదలకు దోహదపడుతుందని వారు అభిప్రాయపడ్డారు. విజ్డమ్ ఫౌండేషన్ 2017లో వినయ్ జీ స్థాపించిన ఒక ధార్మిక సంస్థ. ఇది సనాతన ధర్మంలోని మూల సూత్రాలను ప్రజలకు పరిచయం చేసి, వాటిని ఆచరణలోకి తీసుకురావడం లక్ష్యంగా పనిచేస్తుంది. ఈ సంస్థ ఉపన్యాసాలు, అధ్యయన తరగతులు, వర్క్‌షాప్‌లు, కార్పొరేట్ సెమినార్లు ద్వారా ఒత్తిడి నిర్వహణ, స్వీయ అభివృద్ధి మరియు అర్థవంతమైన జీవన విధానానికి దోహదపడే ఆధ్యాత్మిక అంశాలను వివరిస్తాయి.

# నేడు మండలంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చంద్రగిరి** జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి) చంద్రగిరి మండల పరిధిలో వున్న రంగంపేట, పుల్లయ్య గారి పల్లి, నారావారిపల్లి కందులవారిపల్లి , శేషాపురం ,చిన్నరామప్పురం, భీమవరం మరియు మూలపల్లి పల్లెలలో మరమత్తులు నిర్వహణ మెరుగుదలకు చర్యలు భాగంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగనున్నట్లు ఈఈ ఎం.చిన్న రెడ్డప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ సరఫరాలో తలెత్తే సమస్యల పరిష్కారం నిమిత్తం గురువారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులు ఈ అసౌకర్యాన్ని గమనించి సహకరించాలని వారు కోరారు.

# కలెక్టరేట్ వద్ద ఆందోళన

**మహాలక్ష్మి రైస్ మిల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్.**



**మచిలీపట్నం** జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)చల్లపల్లి మండలం కొత్త మాజేరు వాసులు బుధవారం కలెక్టరేట్ గేట్ వద్ద ఆందోళనకు దిగారు. ఆందోళనకారులతో కాసేపు కలెక్టరేట్ కు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. దీనితో వాహనదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. చల్లపల్లి మండలం కొత్త మాజేరుకు చెందిన కొంతమంది గ్రామవాసులు ఎన్టీఆర్ కాలనీ లోని మహాలక్ష్మి రైస్ మిల్లు నుండి వెలువడే దుమ్ము, ధూళి వల్ల అనారోగ్యం చెందుతున్నారని తమ ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల మహాలక్ష్మి రైస్ మిల్లు నుండి వెలువడే ధూళితో కొత్త మాజేరుకు చెందిన ఇరువురు మృతి చెందారని, ముగ్గురు అనారోగ్యం పాలయ్యారని ఆందోళనకారులు తెలిపారు. మహాలక్ష్మి ఆగ్రా రైస్ మిల్ పై చర్యలు తీసుకోకపోతే ఆ గ్రామానికి చెందిన మరి కొంతమంది అనారోగ్యం బారిన పడే అవకాశం ఉందని వాపోయారు. మహాలక్ష్మి రైస్ మిల్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

**గ్రామాల అభివృద్ధిపై ఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి**

**ఎంపీపీ పాలడుగు జోత్స్న**



**ఇబ్రహీంపట్నం, జనవరి 21(వార్తా ప్రభ ప్రతినిధి):** గ్రామాలలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని, అసంపూర్తిగా ఆగిపోయిన పెండింగ్ పనులను సైతం వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు ఇబ్రహీంపట్నం ఎంపీపీ పాలడుగు జోత్స్న. బుధవారం మండల పరిధిలోని దాములూరు గ్రామంలో ఆమె పర్యటించారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉందని స్థానికులు ఎంపీపీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన పాలడుగు జోత్స్న తాగునీటి సమస్య పరిష్కారానికి 20 లక్షలు మండల పరిషత్ నిధుల నుండి మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే ప్రతిపాదనలు రెడీ చేసి పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో నిర్మించిన వాటర్ ట్యాంక్ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారని... అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు ఉపందుకున్నయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్లూరి అప్పారావు, ఎంపీడీవో శకుంతల, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ, సొసైటీ చైర్మన్ నల్లూరి అప్పారావు, కార్యదర్శి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన కౌన్సిలర్ అమ్మాజీ



**ఇబ్రహీంపట్నం, జనవరి 21(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో 22 వ వార్డులో సీసీ రోడ్డుకు నిర్మాణానికి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు వార్డు కౌన్సిలర్ అమ్మాజీ. కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధిలో భాగంగా కౌన్సిలర్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించారు. మంగళవారం నాడు రోడ్డు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి, పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభించారు కౌన్సిలర్ అమ్మాజీ. సందర్భంగా మాట్లాడుతూ వార్డు అభివృద్ధికి సహకరించిన స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ తిరుపతమ్మ అమ్మ వారిని దర్శించుకున్న తాడ పునేని



**పెనుగంచిప్రోలు,జనవరి 21( వార్త ప్రభ )** రంగుల మ త్సవం కోసం ఈనెల 5వ తేదీన జగ్గయ్యపేట తరలి వెళ్లిన శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని , మరియు సహదేవతలను జగ్గయ్యపేట రంగుల మండపం వద్ద పెనుగంచిప్రోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాడపునేని సత్యంబాబు బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు...

# ఈ నెల 23 ఎల్ఆర్ఎస్ దరఖాస్తులకు చివరి అవకాశం

**విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్న కుమార్**



**విజయవాడ పశ్చిమ జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**అనదికార లే-అవుట్లు మరియు ప్లాట్ల క్రమబద్ధీకరణ మరియు అనధికార భవన నిర్మాణ క్రమబద్ధీకరణ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ అన్నారు .30-06-2025 వరకు వేసిన అనదికార లే-అవుట్లు / ప్లాట్లను నిర్ణీత అపరాధ రుసుము మరియు 14 ఓపెన్ స్పేస్ చెల్లించి క్రమబద్ధీకరించుకునే అవకాశం కల్పించుటకు జనవరి 23, 2026 చివరి తేదీ అని, విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్ బుధవారం ఉదయం విడుదల చేసిన ఒక ప్రకటన ద్వారా తెలిపారు. అందులో భాగంగా ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దరఖాస్తు ప్రక్రియను తెలిపారు లైసెన్సు సర్వేయర్ /ఇంజనీర్లు / ఆర్కిటెక్టు ద్వారా అనధికార లే-అవుట్ (నాన్-లే-అవుట్) లో ఉన్న మీ స్థలం ప్లాన్లు తయారు చేయించుకోని, అపరాధ రుసుములో 50 (లేదా కనిష్టం రూ.10,000) చెల్లించి, ఆన్లైన్ లో (http://lrsdtcp.ap.gov.in/) దరఖాస్తు చేసుకోవాల్లని అన్నారు. క్రమబద్ధీకరించని అనధికార లేఅవుట్లు / ప్లాట్లను పరిశీలించి, చట్టం ప్రకారం జరిమానా విధించబడుతుందని, అటువంటి ప్లాట్లకు విద్యుత్ సరఫరా, నీటి సరఫరా, డ్రైనేజీ మరియు స్వేచ్ఛా కాలువ సదుపాయాలు అనుమతించబడవని, అటువంటి ఆమోదం లేని లేఅవుట్లను రిజిస్ట్రేషన్ శాఖ ::నిషేధ ఆస్తి వాచ్ రిజిస్టర్::లో నమోదు చేయబడతాయని మరియు అటువంటి స్థలములలో ఏదైనా అమ్మకం లేదా లావాదేవీలు అనుమతించబడవని, భవన ఆమోద అధికారి ద్వారా అటువంటి ఆమోదం లేని లే-అవుట్లు/ప్లాట్లలో కట్టడ అనుమతులు పరిగణించబడవని అన్నారు. కావున అనధికార లే-అవుట్లు/ప్లాటుల యజమానులు వారి ప్లాటులను క్రమబద్ధీకరించుకొనుటకు గాను, ప్లాట్ల యజమానులకు రాయితి కలదని అన్నారు. డెవలపర్లు / భూమి యజమానులు అనధికార లే-అవుట్లు (నాన్-లే-అవుట్లు) లో ఉన్న అన్ని ప్లాట్ల వివరాలు మరియు లే-అవుట్లను వెంటనే విజయవాడ నగరపాలక సంస్థ కు స్వయంగా / ప్రతినిధి ద్వారా సమర్పించాలని, అనధికార టి-అవుట్లు / ప్లాట్ల యజమానులు, ఆన్లైన్ ద్వారా క్రమబద్ధీకరించుకొనుటకు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని ఉపయోగించుకొనగలరని తెలిపారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**ఇబ్రహీంపట్నం, జనవరి 21(వార్తా ప్రభ ప్రతినిధి):**పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ట్రాఫిక్ డీసీపీ షరీనా బేగం ఆదేశాలతో ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ పోలీసులు మరియు ఎన్‌హెచ్ఏఐ బృందం సంయుక్తంగా రోడ్డు పై పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ములపాడు ప్రభుత్వ హైస్కూల్లో విద్యార్థులకు



అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఆర్ఐ కృష్ణ,ట్రాఫిక్ ఆర్ ఎస్ ఐ బి లక్ష్మణరావు లు మాట్లాడుతూ ట్రాఫిక్ సైన్‌బోర్డులను ప్రదర్శించి, రోడ్డు దాటే సరైన విధానం, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, అలాగే రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నియమాలపై తల్లిదండ్రులు కూడా అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం గురించి విద్యార్థులకు వివరించారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాల ఉదాహరణలను ప్రస్తావిస్తూ,ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించడం వల్ల జరిగే ప్రాణ నష్టం మరియు తీవ్ర గాయాల తీవ్రతను వివరించి విద్యార్థుల్లో చైతన్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఏ ఐ సభ్యులు శ్రీనివాస్, ఉమామహేశ్వరరావు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు డెబిట్ రాక్ పిల్లర్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## దైవభక్తితో పాటు దేశభక్తి కలిగి ఉండాలి



**చెరుకుపల్లి మండలం జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**బాపట్ల జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ:-సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యం లో జనవరి 26వ తేదీ గణతంత్ర దినోత్సవం వరకు జరుగుతున్న గణతంత్ర దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా భట్టిప్రోలు లో భారత మాత పూజ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత మాత పూజలు జరుపుకుంటూ దేశభక్తిని నింపుకుంటూ హిందూ ధర్మ రక్షణకు పాటుబడాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో గ్రామ ధార్మిక సమితి ఆధారంగా భారతమాత పూజలు నిర్వహించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ దైవభక్తి తో పాటు దేశభక్తి కలిగి ఉండాలని. జనవరి 26వ తేదీ భారత దేశ ప్రజలందరూ కూడా దేశభక్తిని నింపుకునే రోజుగా పూర్తి స్వాతంత్రం వచ్చి మన రాజ్యాంగాన్ని మనం అమలుపరచుకున్న రోజుగా గుర్తు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమం లో బాపట్ల జిల్లా ధర్మ ప్రచారక్ జంజనం హేమశంకరరావు మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు ,చందలూరి రామకోటేశ్వరరావు చెన్న ఉమామహేశ్వరరావు వంగర చలమయ్య సిద్ధాంతి బండారు శ్రీనివాసరావు యర్రంశెట్టి కర్ణ శ్రీనివాసరావు చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భాస్కరరావుపేట విచారణలో నూతన గురువుల తొలి కృతజ్ఞత బలి పూజ.



**కలిదిండి జనవరి 21 (వార్తా ప్రభ)**జనవరి 2న గురువులుగా అభిషేకం పొందిన నూతన గురువులు వాసే చందు ఫాదర్, రెవరెండ్ ఈరోజు జనవరి 21న భాస్కరరావుపేట విచారణలో తమ తొలి కృతజ్ఞత బలి పూజను ఘనంగా సమర్పించారు.ఈ దివ్య బలి పూజను భాస్కరరావుపేట విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ గుంటూరు రాజు సమక్షంలో నిర్వహించగా, ఈ సందర్భంగా రెవరెండ్ ఫాదర్ తంబీ నిర్మల్, రెవరెండ్ ఫాదర్ రేమల్లి సురేష్, రెవరెండ్ ఫాదర్ జక్కుల ఫ్రాన్సిస్, కలిదిండి విచారణ గురువులు బంటుమిల్లి యోహాను, కోరుకొల్లు విచారణ గురువులు గోడపాటి ప్రతాప్, కైకలూరు విచారణ గురువులు గంటా ప్రవీణ్ తదితరులు దివ్య బలి పూజలో పాల్గొని నూతన గురువులకు ఆశీర్వాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో భాస్కరరావుపేట విచారణ సంఘ పెద్దలు, నిర్మల సిస్టర్స్‌కు చెందిన సాలి జ్యోతి సిస్టర్, మరియుమరిదల సభ్యులు, యువతీ-యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన గురువులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఇటువంటి తప్పులకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాస్ పుస్తకాలు- జిల్లా కలెక్టర్



**ఏలూరు/పెదపాడు ,జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఎటువంటి తప్పుఒప్పులకు ఆస్కారం లేకుండా పట్టాదార్ పాస్ పుస్తకాలను రాజముద్రతో రైతులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. పెదపాడు మండలం వసంతవాడ గ్రామ సచివాలయం కార్యాలయంలో రైతులకు పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీని బుధవారం జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులతో ఈ కెవైసి ., పట్టాదార్ పాస్ పుస్తకాలలో మార్పులు, పొరపాటుగా ముద్రించిన వాటిని సరిచేసి రెవిన్యూ సిబ్బంది అందిస్తున్నారా? లేదా ? అని రైతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పట్టాదార్ పాస్ పుస్తకాల జారీలో రైతులను రెవిన్యూ సిబ్బంది ఏమైనా ఇబ్బంది పెడుతున్నారా అనే విషయాన్నీ కూడా కలెక్టర్ రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ మీ భూమి.. మీ హక్కు కార్యక్రమం కింద పట్టాదార్ పాస్ పుస్తకంలో పొరపాట్లను సరిచేసి రాజముద్రతో రైతులకు అందించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. రైతులు తమ వివరాలను ఈ కెవైసి చేసుకుని, వారి పట్టాదార్ పాస్ పుస్తకాలలో ఏమైనా పొరపాటు ముద్రణ ఉంటే వాటి వివరాలతో దరఖాస్తు చేస్తే వెంటనే వాటిని సరిచేసి రాజముద్రతో కూడిన కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలను రైతులకు అందించడం జరుగుతుందని, రైతులందరూ ఈ ఆవాసకాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. పెదపాడు తహసిల్దార్ కృష్ణ జ్యోతి ఎంపీడీవో అమీలుజమ, రెవిన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నూటికి 90 కేసులలో మధ్యవర్తిత్వం ద్వారా ఉత్తమ తీర్పు పొందవచ్చు

**ప్రముఖ తమిళనాడు అడ్వకేట్ , ట్రైనర్ శ్రీమతి సత్య రావు**



**విజయవాడ లీగల్, జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆదేశాల మేరకు 40 గంటల మధ్యవర్తిత్వ శిక్షణ తరగతులు జరుగుతున్న సందర్భంగా ఆ తరగతుల ప్రధాన అధ్యాపకురాలు మరియు తమిళనాడు బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది అయిన శ్రీమతి సత్య రావు ని బెజవాడ న్యాయవాదులకు పరిచయ కార్యక్రమము మరియు మధ్యవర్తిత్వం పై అవగాహన సదస్సు బెజవాడ న్యాయవాదుల సంఘం అధ్యక్షులు ఏకే భాషా ఆధ్వర్యంలో ఈరోజు 21-01-2026న మధ్యాహ్నం రెండు గంటలకు బెజవాడ బార్ అసోసియేషన్ లో జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు భాషా వారు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం అనేది వివాద పరిష్కారానికి గొప్ప సదవకాశం అని కోర్టులో దావా వేసిన తర్వాత ఇరు న్యాయవాదులు కచ్చిదారుల మధ్య ఎటువంటి భేదాభిప్రాయాలు లేకుండా పరిష్కరించ వచ్చు అన్నారు. కేసు జరిగితే వచ్చే ఫీజు కన్నా పరిష్కార మార్గంలోని ఫీజులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. కాలయాపన జరిగి కేసు తప్పుదోవ పడకుండా సత్వర న్యాయం పొంది ఇరు కచ్చిదారుల సంతోషంగా సమయాన్ని ఆదా చేయవచ్చున్నారు. ఈ సందర్భంగా రెండో వాదనపు జిల్లా జడ్జి ఏ సత్యానంద గారు శ్రీమతి సత్యారావు ను న్యాయవాదులు అందరికీ పరిచయం చేసి ఆమె ప్రముఖ న్యాయవాది అయి ఉండి కూడా 2005 వ సంవత్సరం నుంచి మధ్యవర్తిత్వం ద్వారా పలు దేశాలలో మీడియేషన్ చేస్తున్నారన్నారు. ఈరోజు కృష్ణాజిల్లా మీడియేషన్ న్యాయవాదులకు శిక్షణ ఇవ్వటం కోసమే విజయవాడ వచ్చినారన్నారు. ఈ సందర్భంగా ట్రైనర్ శ్రీమతి సత్య రావు మాట్లాడుతూ మధ్యవర్తిత్వం ప్రతి కేసుకి ఒక ముఖ్యమైన పాయింట్ అని నూటికి 90 శాతం కేసులు మధ్యవర్తిత్వము ద్వారా ఉత్తమ తీర్పు పొందవచ్చు అన్నారు. ఈ మధ్యవర్తిత్వం ఇతర దేశాలలో చాలా ఖరీదైన అంశమని ఇతర దేశాలలో మధ్యవర్తిత్వం కోసం కచ్చిదారులు కోర్టుకు రుసుము చెల్లించవలసి ఉంటుందని కానీ భారతదేశంలో ఉచితంగా సుప్రీంకోర్టు వారు ఏర్పాటు చేసినారని భవిష్యత్తులో మధ్యవర్తిత్వం కూడా ఖరీదు అయిన అంశంగా మారే అవకాశం ఉన్నందున న్యాయవాదులందరూ మధ్యవర్తిత్వంలో తర్ఫీదు పొంది కేసును సత్వర పరిష్కారం చేసుకోవచ్చని దీని ద్వారా న్యాయవాద వృత్తికే గౌరవం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా న్యాయవాదులైన వీర ప్రతాప్, నరహర శెట్టి నరసింహారావు ఇతర న్యాయవాదులు అడిగిన ప్రశ్నలకు 12వ అదనపు జిల్లా జడ్జి ఎం సునీల్ గారు పరిష్కార మార్గాలు చెప్పారు.కమర్షియల్ కోర్టు జడ్జి గారైన భూపాల్ రెడ్డి గారు మాట్లాడుతూ కమర్షియల్ కోర్టులలో ధావాలలో పరిష్కారం కోసం మధ్యవర్తిత్వం చేసుకోవాలంటే కమర్షియల్ కేసెస్ లో పదివేల రూపాయలు కోర్టుకి డిపాజిట్ చేయాలని దీని ద్వారా న్యాయవాదులకు నూతన ఆదాయం ఏర్పడుతుందని చెప్పినారు. ఈ అవగాహన సదస్సులో బెజవాడ బార్ జాయింట్ సెక్రెటరీ శ్రీమతి వరహాలక్ష్మీ, సీనియర్ న్యాయవాది బాల భాస్కర్, ప్రముఖ న్యాయవాది సుంకర శ్రీనివాసరావు మరియు ఐ మురళీకృష్ణ సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## వైద్య సేవల్లో నిర్లక్ష్యాన్ని సహించేది లేదు

**- ప్రతిఒక్కరికీ నాణ్యమైన వైద్యం అందాల్సిందే**
**- క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో ప్రజలు సమస్యను తనకు నేరుగా తెలియజేయొచ్చు- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**





**విజయవాడ ,జనవరి 21 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య ఆంధ్ర లక్ష్యంగా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు పటిష్టమైన ప్రణాళికతో అనేక సంక్షేమ పథకాలు, ఆరోగ్య కార్యక్రమాలను అమలు చేస్తోందని, ఈ కార్యక్రమాల సమర్థవంతమైన అమలుతో ప్రతి పౌరుడికి నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత వైద్య సిబ్బందిపై ఉందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వైద్య సేవల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని హెచ్చరించారు.బుధవారం నగరంలోని గిరిపురం అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్‌సీ)ను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని వైద్యులు, సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి, విధులకు సకాలంలో హాజరవ్వాలని ఆదేశించారు. అనంతరం ఓపీ సేవల నిర్వహణ, రోగులకు అందుతున్న వైద్య పరీక్షలు, కన్సల్టేషన్ రూమ్‌ల పనితీరు, టెలీ క్లినిక్ సేవల అమలు తీరును సమీక్షించారు. లేబొరేటరీ విభాగంలో జరుగుతున్న పరీక్షలు, నివేదికల జారీ విధానం, అవసరమైన పరికరాల అందుబాటు గురించి అడిగి తెలుసుకున్నారు. ఫార్మసీ విభాగాన్ని తనిఖీ చేసి, మందుల నిల్వలు, ఉచితంగా అందిస్తున్న ఔషధాల పంపిణీ, రోగులకు సరైన సమాచారం అందిస్తున్నారా అనే అంశాలపై సిబ్బందికి సూచనలు చేశారు. అదేవిధంగా జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం అమలు తీరును పరిశీలించి, చిన్నారులు, గర్భిణులు తప్పనిసరిగా టీకాలు పొందేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. వివిధ ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన సమాచార పట్టికలు, అవగాహన పోస్టర్లను, ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏబీహెచ్ఏ) ప్రయోజనాల సమాచారాన్ని సక్రమంగా ప్రదర్శించాలన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులు, ఆరోగ్య కేంద్రాలపై నమ్మకం పెంచుకునేలా సేవలు అందించాలని, శుభ్రత, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన సేవలే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారు.సమస్య ఉంటే కలెక్టర్‌కు నేరుగా తెలియజేయండి:ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలపై అభిప్రాయాలు, లేదా సమస్య ఉంటే ఆయా ఆసుపత్రుల్లో ప్రదర్శించిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి (8885592974) ప్రజలు నేరుగా తెలియజేయవచ్చని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. ఆసుపత్రుల్లో అందించే సేవలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. సమర్థవంతమైన మానవ వనరులు, నిధులు వెచ్చిస్తూ ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ అందరి బాధ్యత

**టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి రావి ఫణి**



**ఇబ్రహీంపట్నం, జనవరి 21(వార్తా ప్రభ ప్రతినిధి):**బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణం మనందరి బాధ్యతని తెలిపారు తెలుగుదేశం పార్టీ కొండపల్లి పట్టణ ప్రధాన కార్యదర్శి రావి ఫణి. పశ్చిమ ఇబ్రహీంపట్నంలో మసీద్ వీధిలో ఐసీడీఎస్ సెక్టార్ సూపర్వైజర్ మాధవి ఆధ్వర్యంలో బాల్య వివాహాల నిర్మూలనకు 100 రోజుల ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం బాల్యవివాహాలు నిర్మూలిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఫణి మాట్లాడుతూ మాట్లాడుతూ.. 18 ఏళ్ల లోపు బాలికలకు వివాహం చేయరాదన్నారు. వివాహ వయస్సు బాలికలకు 18, బాలురకు 21 ఏళ్లు నిండాలన్నారు. వయస్సు రాకుండా వివాహాలు జరిగితే భవిష్యత్లో తీవ్ర ప్రభావం ఉంటుందని తెలిపారు. చిన్న వయస్సులో గర్భం దాల్చితే ప్రసవ సమయంలో అనేక ఇబ్బందులు ఉంటాయని పేర్కొన్నారు. ఎక్క డైనా బాల్య వివాహాలు జరిగితే, సమీపంలోని అం గన్వాడీ సెంటర్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098కిఫ్రీలో ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, స్థానికులుఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం పెద్దలు ముస్తఫా, హాసన్ అహ్మద్, భాష, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ మహోత్సవానికి యుద్ధ ప్రాతిపదికన పనులు

**ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న అధికారులు**



**పెనుగంచిప్రోలు,జనవరి 21 (వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లో ఫిబ్రవరి ఒకటో తేదీన జరగబోయే శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మ త్సవానికి సంబంధించి ఏర్పాట్లను అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం రాత్రి 9 గంటలకు నిర్వహించే ఈ కళ్యాణ మ త్సవాన్ని ప్రత్యక్షంగా తి లగించేందుకు వివిధ జిల్లాలు రాష్ట్రాల నుండి సుమారు 60 వేల కు పై గా భక్తులు హాజరవుతారని అధికారులు అంచనా వేస్తున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు. ప్రత్యేకంగా సుమారు 8 లక్షల రూపాయలు ఖర్చుతో కళ్యాణ స్టేజిని ఏర్పాటు చేయడంతో పాటు ఇటీవల మున్నేరుకు వచ్చిన వరదలకు కోతకు గురైన ప్రాంగణం మొత్తం జెసిబి లతో సదును చేయిస్తున్నారు. మరో రెండు రోజుల్లో పనులు మొత్తం పూర్తి కానునట్లు అధికారులు తెలిపారు..... భక్తులకు తెలిసే సమాచారం ఏది.........ఫిబ్రవరి ఒకటో తేదీన జరగబోయే శ్రీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణ మ త్సవానికి సంబంధించి ఆలయ ప్రాంగణంలో భక్తులకు సమాచారం తెలిసే విధంగా ఎటువంటి ఫ్లెక్సీలు, గాని వాల్ పోస్టర్లు కానీ ఏర్పాటు చేయకపోవడంపై భక్తులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

## వారాంతపు పరీక్షను సందర్శించిన ఎ.పి.యం, కటారపు రమణ



**పెనుగంచిప్రోలు, జనవరి 21( వార్త ప్రభ)** పెనుగంచిప్రోలు లో వున్న స్వామి పుల్లయ్య మెమోరియల్ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షలను వెలుగు ఏపిఎం కటారపు రమణ బుధవారం సందర్శించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం నూరు రోజుల కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలకు ఒక పరిశీలకుడిని నియమించడం జరిగింది. దీనిలో భాగంగా పాఠశాలలో అమలు జరుగుతున్న అదనపు స్టడీ పీరియడ్లను పరిశీలించిన రమణ సంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లల ప్రగతి గురించి ప్రధానోపాధ్యాయులు నక్కా బాబురావును అడిగి తెలుసుకున్నారు. బయాలజీ ఉపాధ్యాయుడు ముక్కా సత్యనారాయణ నేడు పరీక్షలు నిర్వహించారు.

## కడ్తాల్ మండలంలో నిరసన.

**నిరసనలో పాల్గొన్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి.**



**ఎల్బీనగర్ /వార్త ప్రభ (జనవరి 21):**కేంద్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ పనికి ఆహార పథకం పేరు మార్చడాన్ని వ్యతిరేకిస్తూ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి మరియు రంగారెడ్డి మరియు రంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి ఆందోళనకు పిలుపునిచ్చారు. బుధవారం కడ్తాల్ మండలం చరికొండ, పల్లెచెల్క తండాలలో గ్రామస్థులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. పథకం పేరు మార్చే ప్రయత్నాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయం మార్చేవరకు నిరసనలు ప్రతి మండలము గ్రామం స్థాయిలో కూడా పొగరుబదిగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి నాయకుడిగా ఆర్.వి.ఎల్. విజయాలు







**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** 1998 లో శ్రీ అక్కినేని నాగేశ్వరరావు కళాశాల విద్యాభ్యాసం చేస్తూ ఏబీవీపీ విద్యార్థి పరిషత్ బాగ్ ప్రముఖ, విభాగ్ ప్రముఖ విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ ఏఎన్ఆర్ కళాశాల యాజమాన్యం మరియు ప్రిన్సిపల్ కంటేపూడి సుబ్బారావు గారు తో మాట్లాడి కళాశాలలో సైకిల్ స్టాండ్ మరియు 4 మంచినీటి కూలర్లు ఏర్పాటు చేయటం. 1998,1999 సంవత్సరాల్లో కళాశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం అందులో మాట్లాడే అవకాశం ఒక్క ఆర్ వి ఎల్ నరసింహారావుకే దక్కడం ఎంతో విశేషం. కళాశాల అక్కినేని కళా పీఠం లో సత్య హరిచంద్ర పద్యాలు రేడియోలో ప్రసారం అవడం ఆర్ వి ఎల్ కళ బీజాలు పడినాయి. 1999 కళాశాల ఉత్తమ కార్యక్రమా నిర్వహకు డిగా అవార్డును కామర్స్ హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ గుప్తా గారి చేతుల మీదుగా ఆర్ వి ఎల్ తీసుకోవడం జరిగింది. విద్యార్థి పరిషత్ నాయకుడిగా ఇంటర్మీడియట్ బోర్డులో జరిగిన అవకతవకలపై చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆర్ వి ఎల్ నాయకత్వంలో 200 మంది హైదరాబాద్ చేరుకుని నిరసన కార్యక్రమం తెలియజేయడం. నిజామాబాద్, ఉయ్యూరు, హైదరాబాద్ వంటి ప్రాంతాల్లో నాయకుడిగా శిక్షణ పొంది తదనంతర కాలంలో మహారాష్ట్ర, రాజస్థాన్ సభలకు హాజరై తన భావాన్ని వినిపించడం జరిగింది. గుడివాడ పట్నంలో అఖిలభారత విద్యార్థి పరిషత్ జిల్లా మహాసభలు నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి 2000 మంది విద్యార్థులను సమీకరించి గుడివాడ పట్నంలో శోభాయాత్ర నిర్వహించి, నెహ్రూ చౌక్ రోడ్డు బ్లాక్ చేసి కృష్ణవేణి విద్యాసంస్థల అధినేత చిగురుపాటి వరప్రసాద్ గారు ఆర్ వి ఎల్ ఇద్దరే వేదికపై నుండి ప్రసంగించడం ఆయన నాయకత్వానికి మచ్చుతునకని చెప్పవచ్చు. విద్యార్థి పరిషత్ నాయకుడిగా అందరి జాతీయ నాయకుల వర్ధంతిలు జయంతులు క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ప్రతి సంవత్సరం గుడివాడలో ఉన్న 27 మున్సిపల్ స్కూల్స్ ఏడో తరగతి పదో తరగతి ప్రథమ సాధించిన విద్యార్థులకు అందరికి ఉత్తమ విద్యార్థుల అభినందన సభను ఏర్పాటు చేయడం జనవరి 23 నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని క్రమం తప్పకుండా నిర్వహించడం. ఆర్ వి ఎల్ నాయకత్వానికి సమర్థతకు నిదర్శనంగా చెప్పవచ్చు.







నిమ్మగడ్డ సాయికి పలువురు జన్మదిన శుభాకాంక్షలు.. టిఎన్ఎస్ఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి పుట్టినరోజు సందర్భంగా పలువురు అభినందించారు. శాసనసభ్యులు వెనిగండ్ల రాము, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు చేకూరు జగన్మోహనరావు, పిన్నమనేని బాబ్జి, వెనిగండ్ల రామకృష్ణ (నాని), కడియాల గణేష్, పంచకర్ల మహేష్, నెరుసు కాశీ, పైడిముక్కల వంశీ తదితరులు సాయిని అభినందించిన వారిలో ఉన్నారు...

–గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :

# నియోజకవర్గంలో రూ. 22 కోట్లతో అభివృద్ధి పనులు..

## -పంచాయతీరాజ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే రాము

**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** నియోజకవర్గ పరిధిలోని గ్రామాల్లో 70శాతం ఎనర్జీఎస్ అభివృద్ధి పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము వెల్లడించారు. గుడ్లవల్లేరు, గుడివాడ రూరల్, నందివాడ మండలాల పరిధిలోనీ గ్రామాల్లో రూ.22 కోట్ల ఎనర్జీఎస్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులపై పంచాయతీరాజ్ శాఖ అధికారులతో గుడివాడ ప్రజావేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రాము బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటివరకు పూర్తి చేసుకున్న అభివృద్ధి పనులు, నిర్మాణ దశలో ఉన్న వాటి వివరాలను అధికారులు ఎమ్మెల్యే కు వివరించారు. సాంకేతిక కారణాలతో కొన్ని పనులు ఆలస్యం అయ్యాయనీ అధికారులు తెలపడంతో.. వేగవంతంగా అభివృద్ధి పనులు జరగాలని, ఆటంకాలు తలెత్తిన, సమస్యలు ఎదురైన నేరుగా తన దృష్టికి తీసుకురావాలని అధికారులకు ఎమ్మెల్యే రాము సూచించారు. ఉన్నత అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము.. అభివృద్ధి పనుల ఆటంకాలను పరిష్కరించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ డిఇ రవి, ఏఇ లు సూరిబాబు, నాగేశ్వరరావు,



గుడివాడ ఎంపిడిఓ విష్ణు ప్రసాద్, తహసిల్దార్ కె కుమార్, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ చాట్రగడ్డ రవికుమార్, నందివాడ మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహభరితంగా 69వ యస్‌జియఫ్ బాలికల కబడ్డీ పోటీలు




**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ పాఠశాల కృష్ణా జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య సంయుక్త ఆధ్వర్యంలో యన్.టి.ఆర్ స్టేడియంలో జరుగుతున్న 69వ అండర్ -14 బాలికల కబడ్డీ పోటీలు మూడవ రోజుకు చేరుకున్నాయి. బుధవారం ఉత్కంఠభరితంగా జరిగిన ఆంధ్రప్రదేశ్ పంజాబ్ జట్ల మధ్య పోటీలో పంజాబ్ జట్టు 37-33 స్కోర్ తో గెలుపొందింది. చండిగర్ జట్టు సి బి యస్. ఇ జట్టుపై 46 -09, తమిళనాడు జట్టు కె వి.యస్ జట్టు పై 34 -26 స్కోర్ తో గెలుపొందాయి. పశ్చిమ బెంగాల్ జట్టు మధ్యప్రదేశ్ జట్టు పై 42 -41, రాజస్థాన్ జట్టు గుజరాత్ జట్టు పై 55 -32,ఉత్తర ప్రదేశ్ జట్టు జమ్మూ కాశ్మీర్ జట్టు పై 66 -12 స్కోర్ తో గెలుపొందాయి. ఒరిస్సా జట్టు సి బి యస్ ఇ జట్టుపై 56 -51, చత్తీస్ గడ్ జట్టు ఉత్తరాఖండ్ జట్టుపై 42 -22 స్కోర్ తో గెలుపొందాయి. తెలంగాణ జట్టు కేరళ జట్టు పై 49 -32, బీహార్ జట్టు తమిళనాడు జట్టుపై 32 -22, జార్ఖండ్ జట్టు కె వి యస్ జట్టుపై 41 -18 స్కోర్ తో గెలుపొందాయి. హిమాచల ప్రదేశ్ జట్టు యన్ వి. యస్ జట్టు పై 39 -15 స్కోర్ తో గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు వెనిగండ్ల రాము, గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరావు, ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ రంగ ప్రసాద్, సభ్యులు లక్ష్మి కృష్ణ వర ప్రసాద్, లంక దాసరి ప్రసాద్, బొగ్గవరపు తిరుపతయ్య ల ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న ఈ పోటీలు జనవరి 23 వరకు జరుగుతాయి. క్రీడాకారిణులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి సింహాద్రి గంగాధర్, కృష్ణా జిల్లా యన్.టి.ఆర్ జిల్లాల పాఠశాల క్రీడా సమాఖ్య కార్యదర్శులు మత్తి అరుణ, గంప రాంబాబు, శ్రీలత, వ్యాయమ ఉపాధ్యాయులు అనిల్, సోమేశ్వరరావు, కిరణ్ రావి తదితరులు పర్యవేక్షిస్తున్నారు.

# జిల్లా పరిషత్ బడ్జెట్ ఆమోదం

- అధికారులపై మాటల దాడి చేసిన నేతలు
- చమురు కంపెనీలపై కోర్టులో కేసులను దాఖలు చేయాలి





**కాకినాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా 2026 - 27 సంవత్సరానికి సంబంధించి రూ.45 కోట్లతో మిగులు బడ్జెట్ ను జిల్లా ప్రజా పరిషత్ సమావేశం ఆమోదం తెలిపింది. అలాగే విధుల్లో అలసత్వం నిర్లక్ష్యం వహిస్తున్న జిల్లా అధికారులపై ప్రజాప్రతినిధులు మాటలతో మాటల దాడి చేశారు. బుధవారం కాకినాడలోని జిల్లా ప్రజా పరిషత్ బడ్జెట్ సమావేశం చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి పలువురు ప్రజాప్రతినిధులు, స్థానిక సంస్థల నాయకులు కలిసి సమస్యలపై ఏకరువు పెట్టారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ జిల్లా పరిషత్ సంబంధించి బడ్జెట్లో 22 శాతం నిధులను ఎస్సీ,ఎస్టీలకు వేరుగా నిధులను చూపించాలన్నారు. అలాగే వారికి ఎందు నిమిత్తం ఖర్చు పెడతారో తెలియజేసేలా బడ్జెట్ రూపకల్పన చేయాలని సూచించారు. ఎమ్మెల్సీ కుడుపూడి సూర్యనారాయణ బాబు మాట్లాడుతూ కోనసీమ ప్రాంతం నుంచి అనేక కంపెనీలు చమురు ఉత్పత్తులను తీసుకెళ్తున్నాయని కానీ అక్కడ రాయల్టీ ఇవ్వటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొద్ది కంపెనీలు మాత్రమే సిఎసచవతీతీచర్ నిధులు పేరుతో కొంత మొత్తం అందించి తిరిగి అధిక మొత్తంలో తీసుకుంటున్నాయన్నారు. చమురు తీసుకెళ్తున్న ప్రాంతంనకు రాయల్టీ ఇవ్వాలని కోర్టు తీర్పు ఇచ్చిందని అయినా దానిపై ఎవరు స్పందించడం లేదని తక్షణమే ఆ కంపెనీలపై ప్రైవేట్ కేసు వేయాలని సమావేశంలో డిమాండు చేశారు.సుమారుగా రూ.500 కోట్లు రాయల్టీ కంపెనీల నుండి రావాలని వాటిని స్థానిక జిల్లా పరిషత్ సభ్యుల కోరిన చోట అభివృద్ధి పనులు చేయాలని గుత్తుల సూచించారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల వెంకట అప్పారావు (నెహ్రూ) మాట్లాడుతూ పురుషోత్తమపట్టణం దగ్గర సుమారు 25 ఏళ్ల క్రితం సత్య సాయి బాబా సొంత నిధులతో గిరిజన ప్రాంతాలకు తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఒక భారీ తాగునీటి పథకానికి రూపకల్పన చేశారన్నారు. ప్రస్తుతం తాగునీరు అందించే పంపు హౌస్ వద్దకు తాను వెళ్లానని అన్ని చెడిపోయి దుర్వాసన వస్తుందన్నారు. నిర్వహణ సరిగ్గా లేక పాత సామాన్ల దుకాణంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రెండు లక్షల 20 వేల మంది ప్రజలకు ఆ పథకం ద్వారా తాగునీరు అందుతుందని, ఆ ప్రాజెక్టు వద్దకు వెళ్లి గిరిజన వాసులకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా వాటిని నిర్వహించాలని జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఆ పంపు హౌసును సక్రమంగా నిర్వహించని పక్షంలో తనకు అప్పగిస్తే తాగునీరు నిమిత్తం నిర్వహణ బాధ్యతలు తీసుకుంటానని నెహ్రూ చెప్పారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతి రాజు ఈశ్వర వర్మ మాట్లాడుతూ జిల్లా గ్రంథాలయ సంస్థకు జిల్లా పరిషత్ నుండి సుమారు 50 కోట్ల బకాయిలు ఉన్నాయని వాటిని అందించే ఏర్పాటు తీసుకోవాలని సూచించారు.జిల్లాలో రోడ్ల నిర్వహణ సరిగ్గా లేదని పాడై పోయిన రోడ్లను మరామత్తు చేయలేక పోతున్నారంటూ ఆయా ప్రాంతాలకు చెందిన సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఇంకా పలు శాఖలపై సంబంధిత అధికారులు తెలియజేయగా సమస్యలను సభ్యులు వారు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమావేశంలో ప్రభుత్వ దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, డిసిఎంఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు బుర్ర అనుబాబు,మేరుగు పద్మలత, డిఆర్ఓలు జె. వెంకట్రావు, టి.సీతా రామమూర్తి,సీఈవో వివివిఎస్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# కాలనీలో మౌలిక వసతులపై కార్పొరేటర్ వినతిపత్రం అందజేసిన కాలనీ అధ్యక్షులు "భేరి"



**హైదరాబాద్,జనవరి 21 (వార్తాప్రభ) :** గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ కాలనీ నెలకొన్న సమస్యలు కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి కి కాలనీ అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో ఉన్న ప్రధాన సమస్యలు డ్రైనేజ్ పైప్ లైన్ సిసి రోడ్లు వేయించాలని కోరారు. నేతాజీ నగర్ కాలనీలో మురుగునీరు పోవడానికి చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ గారికి వివరించడం జరిగింది.మరి ముఖ్యంగా నేతాజీ నగర్ కాలనీలో పేద మధ్య తరగతి కుటుంబాలు జీవిస్తున్నాయి. కాబట్టి ప్రతిరోజు పనికి వెళ్లే చాలామంది పేదవాళ్లు నల్లగండ్ల చెరువు కట్ట కింద ఉన్న దారి గుండా వెళ్లేవారు. ఇప్పుడు ఆ దారి మూసివేయబడింది. కాబట్టి లేబర్ ప్రజలకు ఆధార కూడా వెళ్లేలా చేయాలని ఆ దారిని తిరిగి పునరుద్ధరించాలని కోరారు. మరి ముఖ్యంగా నేతాజీ నగర్ కాలనీలో దాదాపు 620 ప్లాట్లు వేల కుటుంబాలు జీవిస్తున్నారు శానిటేషన్ సిబ్బంది జిహెచచవతీతీచంసి ప్రతిరోజు మోరీలో చెత్త పేరుకుపోయి చెత్తాచెదారంగా మారుతుంది కాబట్టి శానిటేషన్ సిబ్బందిని కూడా కాలనీకి కేటాయించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు రాయుడు, కార్యదర్శి మణికంఠ, బంజారా సంఘం అధ్యక్షులు హనుమంతు నాయక్ పాల్గొన్నారు.

# కెటిఆర్ కాలేజీ -నలంద స్కూల్‌ల మధ్య రైల్వే గేట్ మూసివేత

## గుడివాడ, పరిసర ప్రాంత ప్రజలకు ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి..

**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** ది. 21-01-2026 తేదీ నుండి 24-01-2026 తేదీ వరకు కెటిఆర్ కాలేజీ వైపు రైల్వే గేట్ (గేట్ నెంబర్ 51) మరమ్మత్తుల నిమిత్తం తాత్కాలికంగా మూసివేయడం అయినదని గుడివాడ సబ్ డివిజన్ పోలీస్‌లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున గుడివాడ పరిసర ప్రాంతాల వాహనదారులు మీ యొక్క రాకపోకలను ప్రత్యామ్నాయ దారులలో వెళ్ళవలసిందిగా పేర్కొన్నారు. ఈ క్రమంలో మచిలీపట్నం, పామర్రు నుండి భీమవరం మరియు హనుమాన్ జంక్షన్ వైపు వెళ్ళు భారీ వాహనాలు పై తేదీలలో గుడివాడ నుండి వెళ్లకుండా (వయా గుడ్లవల్లేరు) ప్రత్యామ్నాయ మార్గాలలో వెళ్లవలసిందిగా తెలపడం అయినది. కావున వాహనదారులు సహకరించగలరని కోరడం జరిగింది.

# పాత ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించాలి..

**గుడివాడ,జనవరి 21 (వార్తాప్రభ) :** పాత ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధించాలని బుధవారం గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామంలో గోడపత్రికలు ఆవిష్కరించారు. గత పాత ఉపాధి హామీ పథకం అది చట్టం కొంత పేదలకు ఉపయోగపడేది కానీ కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని మార్చి ఇప్పుడు తీసుకొచ్చిన రాంజీ పథకం దుర్మార్గమైంది అట్లాగే నిధులు కూడా కేంద్ర ప్రభుత్వం 60 రాష్ట్ర ప్రభుత్వ 40 శాతానికి మార్చారు గత మహాత్మా గాంధీ ఉపాధి పథకం పని ఎప్పుడు కావాలంటే అప్పుడు పేదలకు పని కల్పించేది చట్టం ఇదేమో వీళ్ళకి అనుకూలంగా ఈ చట్టాన్ని కార్పొరేట్లకు పెట్టుబడిదారులకి అనుకూలంగా భూస్వాములు అనుకూలంగా చట్టాన్ని మార్చారు కాబట్టి చట్టం వద్దు పాత చట్టాన్ని పునర్ధించాలని కోరుతూ మోటూరు గ్రామంలో పాత పథకాన్ని కొనసాగించాలని నిరసన తెలిపారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ సి పి రెడ్డి. రేపాని కొండ బొంతు వెంకటేశ్వరావు మోటూరు గ్రామంలో ఉపాధి హామీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్య కుమార్ కి అక్షర ప్రవీణ జాతీయ పురస్కారం



**పోడూరు,జనవరి 21 (వార్తాప్రభ) :** శ్రీశ్రీ కళావేదిక, తెలుగు అసోసియేషన్ ఆఫ్ నేషనల్ అకాడమీ బుక్ ఆఫ్ రికార్డ్స్ గోదావరి సోషల్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆడిటోరియంలో బుధవారం నిర్వహించిన పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో పోడూరు మండలం వద్దిపర్రు శివారు చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొల్లాబత్తుల సూర్య కుమార్ తెలుగు భాష గౌరవం, సంస్కృతి, సంప్రదాయాల కొరకు చేస్తున్న సాహిత్య కృషిని గుర్తిస్తూ 'అక్షర ప్రవీణ జాతీయ ప్రతిభా పురస్కారం' తో కళావేదిక సి. ఇ. ఓ డా.కత్తిమండ ప్రతాప్, జీ.ఈశ్వరీ భూషణం తదితరూలు పాల్గొన్నారు. పోడూరు మండల విద్యాశాఖాధికారులు యం. విజయ కుమార్, జీ.వీ. సూర్య నారాయణ, గ్రామ సర్పంచ్ వడ్లపాటి రాజేంద్ర ప్రసాద్, యం. పి. టి. సి విప్పర్తి శారద, గ్రామ నాయకులు శీలం వాసు, వడ్లపాటి మోహన రంగ, ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు మరియు మండల ఉపాధ్యాయులు సూర్య కుమార్ కి అభినందనలు తెలిపారు.

# హనుమాన్ జంక్షన్ లో వైభవంగా కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం




**హనుమాన్ జంక్షన్,జనవరి 21 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం హనుమాన్ జంక్షన్ ఏలూరు రోడ్ లోని వాసవి కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయం లో మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు.మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి అమ్మ వారి ఊరేగింపు ఆలయం వద్ద నుండి హనుమాన్ జంక్షన్ లో ప్రధాన రహదారుల్లో మేళతాళాలతో ఊరేగించారు.ఈ కార్యక్రమం లో పైడి సుధాకర్,బొమ్మిశెట్టి రామారావు, కొనకళ్ళ రాజశేఖర్,వెత్స వేంకటేశ్వరరావు, నారికమిల్లి ప్రసాద్, గార్లపాటి రామకృష్ణ, చామర్తి రాంబాబు, చామర్తి లోక్ నాథ్,కంభంపాటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి సేవలో ఎస్పీ విద్యాసాగర్ నాయుడు




**మోపిదేవి/అవనిగడ్డ,జనవరి 21 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న ప్రసిద్ధ సుబ్రహ్మణ్య క్షేత్రం శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని కృష్ణాజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. స్వామి వారి దర్శనానికి దేవస్థానానికి వచ్చిన ఎస్పీ విద్యాసాగర్ నాయుడుకు ఆలయ సూపర్నెండెంట్ అచ్యుత మధుసూదనరావు ఆధ్వర్యంలో ఆలయ ప్రధాన అర్చకులు బుద్దు పవన్ కుమార్ శర్మ, ముఖ్య అర్చక బుద్దు సతీష్ శర్మ, అర్చకులు ఘన స్వాగతం పలికారు. ఆలయ ఆవరణలో గల నాగపుట్టలో ఎస్పీ దంపతులు పాలు పోసి, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం శ్రీ స్వామివారిని దర్శించుకొనగా, ఆలయ పండితులు వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎస్పీ విద్యాసాగర్ నాయుడు దంపతులను ఆలయ సూపర్నెండెంట్ అచ్యుత మధుసూదనరావు ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి, శ్రీ స్వామి వారి చిత్రపటాన్ని, ప్రసాదాలను అందించారు. ఈకార్యక్రమం లో అవనిగడ్డ డి.ఎస్.పి తాళ్లూరి విద్యశ్రీ, చలపతి ,సీఐ కె ఈశ్వర రావు, మోపిదేవి ఎస్సై పామర్తి గౌతమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 53 ఏళ్ల తర్వాత చంద్రునిపైకి

## ఆర్టెమిస్ 2 ప్రయోగానికి ముహూర్తం ఖరారు





ఆర్టెమిస్-2 మిషన్ ప్రయోగ తేదీ వెల్లడైంది. నాసా ఈ మిషన్లో భాగంగా నలుగురు వ్యోమగాములను ఫిబ్రవరి 6న చంద్రుడిపైకి ప్రయోగించడమే లక్ష్యంగా పెట్టుకుంది. చంద్రునిపై మొదటి అడుగు 1969 జూలై 20న అమెరికా వ్యోమగామి నీల్ ఆర్మ్?స్ట్రాంగ్ పెట్టారు. ఇది మానవ చరిత్రలో ఒక గొప్ప ఘట్టం, "మనిషికి ఒక చిన్న అడుగు, మానవజాతికి ఒక పెద్ద ఎత్తు" అని ఆయన వర్ణించారు. అపోలో 11 మిషన్ ద్వారా ఆయనతో పాటు బజ్ ఆల్డ్రిన్ కూడా చంద్రునిపై అడుగుపెట్టారు. ఇటీవలి కాలంలో భారతదేశం యొక్క చంద్రయాన్-3 మిషన్ చంద్రుని దక్షిణ ధృవంలో విజయవంతంగా దిగి చరిత్ర సృష్టించింది. అమెరికా అంతరిక్ష సంస్థ నాసా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఆర్టెమిస్-2" ప్రయోగానికి ముహూర్తం ఖరారైంది. ఈ మిషన్ను ఫిబ్రవరి 6, 2026న ఫ్లోరిడాలోని కేప్ కెనావెరల్ నుంచి ప్రయోగించనున్నారు. ఈ నేపథ్యంలో ప్రయోగానికి ముందుగా నాసా ఓరియన్ స్పేస్ క్రాఫ్ట్ అండ్ స్పేస్ లాంచ్ సిస్టమ్ రాకెట్?ను ప్రయోగ వేదికకు తరలించారు. దాదాపు 53 సంవత్సరాల క్రితం 1972 డిసెంబర్?లో అపోలో 17 మిషన్ ద్వారా మానవులు చివరిసారిగా చంద్రుడిపై అడుగుపెట్టారు. ఇప్పుడు నాసా తన ఆర్టెమిస్ 2 మిషన్ ద్వారా మానవులను మ-రోసారి చంద్రునిపైకి పంపించేందుకు ప్రయత్నిస్తోంది. ఈ మిషన్లో పాల్గొంటున్న నలుగురు క్రూ-మెంబర్లను కూడా నాసా ఇప్పటికే ప్రకటించింది. నాసాకు చెందిన అనుభవజ్ఞుడైన వ్యోమగామి రీడ్ వైజ్?మాన్ ఈ మిషన్‌కు నాయకత్వం వహించనున్నారు. ఆయనతో పాటు విక్టర్ గ్లోవర్, క్రిస్టినా కోచ్, కెనడియన్ స్పేస్ ఏజెన్సీ వ్యోమగామి జెరెమీ హాన్సన్ కూడా పాల్గొననున్నారు. ఈ మిషన్‌లో రీడ్ వైజ్‌మన్ (కమాండర్), విక్టర్ గ్లోవర్ (పైలట్), క్రిస్టినా కోచ్ (మిషన్ స్పెషలిస్ట్), జెరెమీ హాన్సెన్, కెనడియన్ వ్యోమగామి (మిషన్ స్పెషలిస్ట్) పాల్గొంటున్నారు. ఆర్టెమిస్ 2 మిషన్లో భాగంగా ఈ నలుగురు వ్యోమగాములు ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్లో చంద్రుని చుట్టూ దాదాపు 10 రోజులు కక్ష్యలో ప్రయాణించనున్నారు. ఇది మానవ అంతరిక్షయాన చరిత్రలో కీలక మైలురాయి కానుందని నాసా నిర్వాహకుడు జారెడ్ ఐజాక్?మన్ అన్నారు. ఈ చారిత్రాత్మక మిషన్ మానవులను భూమి నుంచి మునుపెన్నడూ లేనంత దూరం పంపించి భవిష్యత్తు మూన్ మిషన్లకు మార్గం సుగమం చేస్తుందని జోడించారు. ఈ మిషన్లో భాగంగా ఓరియన్ స్పేస్‌క్రాఫ్ట్ "ఫ్రీ-రిటర్న్" పథంలో చంద్రుడిని చుట్టి భూమికి తిరిగి వస్తుంది. అయితే ఇది చంద్ర కక్ష్యలోకి ప్రవేశించదు. ఈ ప్రక్రియలో ఏదైనా తప్పు జరిగినా కూడా ఈ అంతరిక్ష నౌక చంద్ర కక్ష్యలో ప్రవేశించకుండా చంద్రుడి నుంచి దాదాపు 9,260 కిలోమీటర్ల దూరం ప్రయాణించి, ఆటోమేటిక్గా భూమికి తిరిగి వస్తుంది. తమ మొదటి మిషన్ (ఆర్టెమిస్ 1) సమయంలో ఎదుర్కొన్న హీట్ షీల్డ్ సమస్యల నేపథ్యంలోనే "ఆర్టెమిస్ 2 " పథాన్ని సవరించినట్లు నాసా వెల్లడించింది. దీంతోపాటు లాంచ్‌ప్యాడ్, ఇంధనం నింపే విధానాలలో మార్పులు చేసినట్లు తెలిపింది.

**చంద్రయాన్ సిరీస్ లో మూడు ప్రయోగాలు :** చంద్రుడిపై రహస్యాలను తెలుసుకునేందుకు భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చంద్రయాన్ సిరీస్ లో మూడు ప్రయోగాలను చేపట్టింది. ప్రపంచంలో నాసా సహా ఏ దేశం కనిపెట్టలేని రహస్యాలను చంద్రయాన్ ప్రయోగాల ద్వారా ఇస్రో ప్రపంచానికి తెలియజేసింది. చంద్రుడిపై ప్రయోగం కోసం మానవులను పంపేందుకు ఐదేళ్ల క్రితమే ఇస్రో శ్రీకారం చుట్టింది. గగన్యాన్ అనే పేరును ఈ ప్రాజెక్టుకు నామకరణం చేసిన ఇస్రో దశలవారీగా ఒక్కొక్క ప్రయోగాత్మక ప్రయోగాలను చేపడుతూ వస్తోంది. అంతరిక్షంలో ప్రపంచ దేశాలలో కీలకమైన ప్రయోగాలు చేపడుతున్న దేశాల్లో భారత్ అగ్రస్థానంలో ఉంది. ఇస్రో చీఫ్ వి నారాయణన్ భారతదేశ ప్రధాన అంతరిక్ష లక్ష్యాలపై దృష్టి పెట్టారు. దేశ మొట్టమొదటి మానవ అంతరిక్ష విమాన మిషన్ కోసం ప్రయోగ షెడ్యూల్?ను ధృవీకరిస్తూ.. చంద్ర అన్వేషణ, అంతర్జాతీయ భాగస్వామ్యం కోసం ప్రతిష్టాత్మక లక్ష్యాలను వివరించారు. భారతదేశపు మొట్టమొదటి మానవ అంతరిక్ష విమాన మిషన్ 2040 లో జరగనున్నట్లు ప్రకటించారు. గగన్‌యాన్ మ్యాన్ మిషన్ లో భాగంగా 2027లో కీలక ప్రయోగం చేపట్టనున్నట్లు ఇస్రో ప్రకటించింది. ఇది మానవ రహిత ప్రయోగంగా ఉంటుందని, చంద్రుడిపై వ్యోమగాములు ఏ ప్రాంతంలో దిగాలు ముందుగానే నిర్దేశించుకుని అక్కడ ఉన్నటువంటి వాతావరణం అధ్యయనం చేసి కీలకమైన సమాచారాన్ని తెలుసుకునేందుకు 2027లో ఈ మానవ రహిత ప్రయోగాన్ని చేపట్టనున్నట్లు ఇస్రో తెలిపింది.

**చంద్రునిపై అడుగు పెట్టబోతున్న తొలి మహిళ :** చంద్రుడి మీదకు వెళ్లి రావడానికి నాసా ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి ఒక మహిళా వ్యోమగామిని కూడా పంపనున్నట్లు నాసా తెలిపింది. 1972 తరువాత మళ్లీ చంద్రునిపై కాలు మోపడానికి రంగ సిద్ధమైంది. చంద్రుడి మీదకు వెళ్లి రావడానికి సుమారు 2 లక్షల కోట్ల రూపాయల (28 బిలియన్ డాలర్లు) ప్రణాళికను నాసా అధికారికంగా విడుదల చేసింది. ఆర్టెమిస్ అని పిలుస్తున్న ఈ ప్రోగ్రాం ద్వారా ఇద్దరు వ్యోమగాములు, ఒక స్త్రీ, ఒక పురుషుడు చంద్రుని మీదకు ప్రయాణించనున్నట్లుగా నాసా ప్రకటించింది. గతంలో ప్రయాణించిన అపోలోలాంటి అంతరిక్ష నౌక 'ఒరాయన్'లో వ్యోమగాముల బృందం ప్రయాణించనుంది. ఈ అంతరిక్ష నౌక, శక్తిమంతమైన రాకెట్ 'స్పేస్ లాంచ్ సిస్టం' (ఎస్ఎల్ఎస్) ద్వారా ప్రయాణించనుంది. ప్రయాణ సన్నాహాల నిమిత్తం ఇప్పటికే యూఎస్ ప్రభుత్వం సుమారు 4.4 వేల కోట్ల రూపాయలను (660 మిలియన్ డాలర్లు) మంజూరు చేసింది. 2021 నాటికి సుమారు 22 వేల కోట్ల రూపాయలను (3.2 బిలియన్ డాలర్లు) మంజూరు చేస్తారని నాసా ఆశిస్తోంది.



-ఇస్కా రాజేష్ బాబు , సీనియర్ జర్నలిస్ట్ , 93973 99298

# దర్జాగా కబ్జా..!

- జి.కొండూరులో ఎన్ ఎస్ పి కాలువ ఆక్రమణ
- నాన్ లే అవుట్ కి ఎన్ ఎస్ పి కాలువ గట్టు ఆక్రమించి రోడ్డు చూపిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారి
- పట్టించుకోని ఎన్ ఎస్ పి, రెవిన్యూ అధికారులు

కబ్జాకు కాదేదీ అనర్హం అన్నట్లు భూ ఆక్రమణదారులు కాలువ కట్టలనూ వదలడం లేదు.కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు లేఅవుట్లు వేసేందుకు వ్యవసాయ భూములను కొని పక్కనే ఉన్న ఎన్ ఎస్ పి కాలువలు, బ్రాంచ్ కాలువల వెంబడి ఉన్న కట్టను ఆక్రమించి చదును చేసి వారి పొలాల్లో కలుపుకుంటున్నారు.ఎన్ ఎస్ పి కాలువ కట్టలు చదును చేయడం వల్ల భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులు వస్తాయని చెబుతున్నా, ఆక్రమణలు ఆగడం లేదు.ఇలా పంట కాలువలు (NSP కాలువలు)ను సదునుచేయడం వల్ల వర్షాకాలంలో వరదలు దాటికి పంట పొలాలు ముంపుకు గురవుతున్నాయి.ఎన్ఎస్పి కాలువల ఆక్రమణను అడ్డుకోవాల్సిన అధికారులు నిమ్మకు నిరుత్తినట్లు వ్యవహరిస్తుండటంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. వివరాలలోకెళితే...........







**జి.కొండూరు,జనవరి 21 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ జిల్లా,జి.కొండూరు మండలం, జి.కొండూరు గ్రామంలోని బిఎస్ఎన్ఎల్ టవర్ సమీపంలో ఎన్ ఎస్ పి (చెవుటూరు మేజర్) కాలువను రియల్ ఎస్టేట్ వ్యాపారి దర్జాగా కబ్జా చేశారు.జి.కొండూరు నుంచి చెవుటూరు వైపు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు కి ఆనుకొని రెండు ఉన్న ఎన్ ఎస్ పి కాలువ గట్టు ను ఒకవైపు చదును చేసి వెంచర్ కి రహదారి చూపిస్తున్నారని స్థానికులు చెబుతు న్నారు.కాలువ కట్టను జేసీబి తో అక్రమంగా తవ్వి ఆ మట్టిని చదును చేసి దానిపై గ్రావెల్ పరిచారు.ఇలా ఎన్ ఎస్ పి కాలువను దర్జాగా కబ్జా చేస్తున్నా సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమకేం పట్టనట్లు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని రైతులు చర్చించుకుంటున్నారు.ఇప్పటికైనా జిల్లా రెవిన్యూ ఎన్ ఎస్ పి శాఖల ఉన్నతాధికారులు స్పందించి జి.కొండూరు గ్రామంలో చెవుటూరు మైనర్ కాలువ ఆక్రమణను తొలగించాలని రైతులు కోరుతున్నారు.

**ఎన్ ఎస్ పి డిఈ వివరణ:** ఈ విషయం పై ఎన్ ఎస్ పి డిఈ ప్రభు ను వివరణ కోరగా ఎన్ ఎస్ పి కాలువ గట్టు ను రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆక్రమించి తన లే అవుట్ కి రోడ్డు చూపిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు.వెంటనే వెళ్లి పనులు ఆపించడం జరిగిందన్నారు.అలాగే ఆ లేఅవుట్ వేస్తున్న వారితో మాట్లాడి ఎన్ ఎస్ పి కాలువ గట్టుపై రోడ్డు వేయడానికి వీలులేదని, వేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం చేశామన్నారు.ఎన్ ఎస్ పి ఏఈ తో మాట్లాడి నోటీసులు ఇవ్వాల్సిందిగా ఆదేశించినట్లు తెలిపారు.మరోవైపు ఎన్ ఎస్ పి కాలవల ఆక్రమణపై జి.కొండూరు తహశీల్దార్ కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేసినప్పటికీ రెవిన్యూ అధికారులు పట్టించుకోవ డంలేదని అన్నారు.

# ఓటర్ల నమోదులో అగ్రగామిగా పశ్చిమ గోదావరి జిల్లా

- జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా అవార్డు అందుకోనున్న కలెక్టర్ చదలవాడ నాగరాణి



**భీమవరం,జనవరి 21 (వార్తాప్రభ) :** ఓటర్ల నమోదులో విశేష ప్రతిభ కనబరిచి పశ్చిమ గోదావరి జిల్లా మరో ఘనతను సాధించింది. జిల్లాలో అత్యధిక ఓటర్ల నమోదు సాధించేందుకు చేపట్టిన సమర్థవంతమైన చర్యలకు గుర్తింపుగా జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి చదలవాడ నాగరాణికి "ఉత్తమ ఎన్నికల విధానాల అవార్డులు -- 2025" కు ఎంపిక చేస్తూ ఎన్నికల కమిషన్ నిర్ణయం తీసుకుంది . జనవరి 25న నిర్వహించనున్న 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల ప్రక్రియలో ఉత్తమ చర్యలు చేపట్టిన జిల్లాలను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం ఎంపిక చేసింది. ఈ ఎంపికలో అత్యధిక ఓటర్ల నమోదు విభాగంలో పశ్చిమ గోదావరి జిల్లా ఒక్కటే అవార్డుకు ఎంపిక కావడం విశేషం. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జనవరి 25 న నిర్వహించనున్న రాష్ట్రస్థాయి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఈ అవార్డును స్వీకరించనున్నారు. మొత్తం 12 జిల్లాలను వివిధ విభాగాల్లో ఎంపిక చేయగా, ఓటర్ల నమోదులో అగ్రగామిగా నిలిచిన జిల్లాగా పశ్చిమ గోదావరి జిల్లా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌ను జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్ఓ బి. శివన్నారాయణ రెడ్డితో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు అభినందించారు.

# రోటరీ క్లబ్ సేవలు అభినందనీయం

-రిటైర్డ్ ప్రిన్సిపాల్ బండి బలరామిరెడ్డి






**గూడూరు, జనవరి 21 (వార్తాప్రభ) :** రోటరీ క్లబ్ వీక్లీ మీటింగ్ సందర్భంగా ఏ.ఏ.ఆర్. రోటరీ భవనంలో నందు ముఖ్య అతిథిగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బండి బలరామిరెడ్డి విచ్చేసి సమాజ సేవ దాని ప్రాముఖ్యతలి గురించి వివరిస్తూ రోటరీ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు చాలా బాగున్నాయన్నారు. ఇదే విధంగా భవిష్యత్తులో రోటరీ క్లబ్ అధ్యర్యంలో ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలైన విద్య ,వైద్యం ,ప్రజారోగ్యం పరిసరాలు పరిశుభ్రత , పర్యావరణం , చెట్లు నాటడం మొదలగు సేవా కార్యక్రమాలు మీ రోటరీ క్లబ్ స్థాయిలో మరింత విస్తృతంగా చేయవలసిందిగా ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన డాక్టర్ బండి బలరామిరెడ్డి తెలిపారు. వీక్లీ మీటింగ్ కు హోస్ట్ గా వ్యవహరించిన జీవో నందన్ ఆర్గాన్ డోనర్ మరియు ఫాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్‌లి మాట్లాడుతూ ఏదైనా కారణంతో బ్రెయిన్ డెడ్ తో చనిబోతున్న వ్యక్తి వృధాగా తన శరీరాన్ని దహనం చేసే బదులు ఇతరులకు జీవితాన్ని ప్రసాదించే విధంగా అవయవాలు దానం చేసి తద్వారా కొంతమందికైనా ఉపయోగపడే విధంగా కుటుంబ సభ్యుల సహకారం తీసుకొని "అవ-యవ దానం డోనరుగా" అవకాశం ఉంటే నమోదు చేసుకునేందుకు ఆలోచించాలని ఆకాంక్షించారు..ఈ కార్యక్రమంలో రోటరీ వైస్ ప్రెసిడెంట్ తిరుమూరు సురేష్ రెడ్డి , సెక్రెటరీ మల్లు విజయకుమార్ రెడ్డి , పిడిజి మునిగిరీష్ , పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ దశరథరామిరెడ్డి,ముఖ్య వక్త మిత్రుడు డాక్టర్ గుండాల సురేంద్ర, శ్రీ సరస్వతి శిశు మందిరం అధ్యక్షుడు మురళీ రెడ్డి , శ్రీ సరస్వతి శిశు మందిరం ప్రధానాచార్యులు రంగనాయకులు , లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అక్కల రమణయ్య , సంయుక్త సేవా సమితి అధ్యక్షుడు అశోక్ , రోటే క్లబ్ వెస్ట్ అధ్యక్షుడు విజయభాస్కర్ రెడ్డి , రోటరీ కోస్టల్ జోన్ అసిస్టెంట్ ట్రైనర్ వాసుగౌడ్ , ప్రగతి సేవా సంస్థ సభ్యుడు మాముదూరు రాదయ్య , బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ మౌలాలి మరియు రోటరీ మిత్రులు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# ఉచిత మెడికల్ క్యాంప్ - ప్రాథమిక ఆరోగ్య కేంద్రం విరవల్లి..

**హనుమాన్ జంక్షన్,జనవరి 21 (వార్తాప్రభ) :** ప్రభుత్వ విప్ మరియు గన్నవరం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ యార్లగడ్డ వెంకట రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర రైతు కార్యనిర్వాహన కార్యదర్శి గుండపనేని ఉమావరప్రాసాద్ (బుజ్జి), విరవల్లి గ్రామ సర్పంచ్ పిల్ల అనిత, ఉప సర్పంచ్ లంక అజయ్, గ్రామ పార్టీ అధ్యక్ష్యులు అమృతపల్లి సూర్యనారాయణ, జిల్లా తెలుగు యువత కార్యదర్శి మండాది రవీంద్ర, వైస్ ప్రెసిడెంట్, టీడీపీ నాయకులు కలపాల శ్రీధర్ (రాజబాబు) ఆధ్వర్యంలో నారాయణపురం గ్రామములో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వీరవల్లి వైద్యాధికారులు మరియు స్టాఫ్ యొక్క ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించారు. నారాయణపురం, శాలివాహన కాలనీ హరిచంద్ర తాండా ప్రజలకు ఈ మెడికల్ క్యాంపు నందు డాక్టర్ ప్రణ-య్ సాగర్ ఫిజికల్ ఎక్సామినేషన్ చేసి బిపి, షుగర్, హెచ్బి, బాడీ మాస్ ఇండెక్స్, పల్స్ రేటు, ఆక్సిజన్ సాట్యూరేషన్, బాడీ టెంపరేచర్, యూరిన్ రొటీన్ ఎక్సామినేషన్ టెస్టులు ఉచితంగా పరీక్షించడం జరిగింది. ప్రతి గ్రామములో జరిగే ఈ ఉచిత మెడికల్ క్యాంపు నందు గల సేవలను వినియోగించుకోవాలని టిడిపి పార్టీ నాయకులు మరియు డాక్టర్ ప్రణయ్ సాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో ఎన్ ఎస్ ఎన్ మూర్తి, హెల్త్ సూపర్వైసర్ శరత్ చంద్ర, హెల్త్ విసిటర్ నాగలక్ష్మి, పి హెచ్ సి విరవల్లి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఏఎనచవతీతీచం సునీత, ఆశా తదితరులు పాల్గొన్నారు.



# తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశం

- ఫిబ్రవరి ఒకటో తేదీ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకార మహోత్సవాన్ని విజయవంతం చేయాలి... జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట,జనవరి 21 (వార్తాప్రభ) :** ఫిబ్రవరి ఒకటో తేదీన కాకినాడలో జరిగే జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ప్రమాణ స్వీకారోత్సవాన్ని విజయవంతం చేయాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండల అధ్యక్షులు జీను మణిబాబు అధ్యక్షతన జరిగిన జగ్గంపేట నియోజకవర్గం టిడిపి విస్తృతస్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ జిల్లా టిడిపి అధ్యక్షుడిగా ఫిబ్రవరి ఒకటో తేదీన కాకినాడలో నవీన్ ప్రమాణ స్వీకారం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి జగ్గంపేట నుండి వేలాది మోటార్ సైకిల్, కార్లు బస్సుల్లో ర్యాలీగా వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అందరూ కృషి చేయాలని అన్నారు. ఐదు సంవత్సరాల తర్వాత రాజకీయాలలో నేను రిటైర్ అవుదాం అనుకున్నాను. కానీ రిటైర్ అవ్వను జగ్గంపేట నియోజకవర్గం నుండి నవీన్ పోటీ చేస్తాడు నేను ఏదో ఒక నియోజకవర్గ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తాను అని అన్నారు. జ్యోతుల నవీన్ మాట్లాడుతూ నన్ను జిల్లా అధ్యక్షుడిగా రెండోసారి నియమితులు కావడానికి నియోజవర్గం కార్యకర్తలు అందరూ ఐ వి ఆర్ సర్వేలో సహకరించాలని జిల్లా వ్యాప్తంగా అందరూ సహకరించారని కొన్ని అదృశ్య శక్తులు నన్ను అడ్డుకోవడానికి చూసిన మీ అందరి సహకారంతో నేను మళ్ళీ ఈ పదవి చేపట్టానని మన నియోజకవర్గం జిల్లా నుంచి అధిక సంఖ్యలో పాల్గొని ఈ ప్రమాణస్వీకారం మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న ప్రజాప్రతినిధులు, నాలుగు మండలాల టిడిపి అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామస్థాయి నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుండి మోపిదేవి లో శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు..





**మోపిదేవి/అవనిగడ్డ,జనవరి 21 (వార్తాప్రభ) :** కృష్ణా జిల్లా మోపిదేవిలో వేంచేసియున్న శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరగనున్నాయి.మాఘ శుద్ధ చవితి గుర-ువారం నుంచి 26వ తేది వరకు ఐదురోజుల పాటు శాస్త్రోక్తంగా స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ అధికారులు వివిధ శాఖల అధికారుల సమన్వయంతో విస్తృత ఏర్పాట్లు చేశారు.

**స్వామి వారిని పెండ్లి కుమారుని చేయుట..**మాఘ శుద్ధ చవితి గురువారం ఉదయం 9 గంటలకు శ్రీ స్వామివారిని పెండ్లి కుమారుని చేయడంతో వార్షిక బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేస్తారు.స్థానిక శాసనసభ్యులు, అసెంబ్లీ ఎథిక్స్ కమిటీ చైర్మన్ మండలి బుద్ధప్రసాద్ ఈ సందర్భంగా స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు.

**స్కంద జో లాలి..... పవలింపు సేవా గీతం ఆవిష్కరణ..** కృష్ణవేణి మల్లావజ్జుల సాహిత్యం అందించగా కార్తీక్ బి కోడకండ్ల స్వరపరిచగా గాయని రమ్య బెహరా ఆలపించిన స్కంద జో లాలి ... పవలింప సేవ గీతాన్ని మండలి బుద్ధప్రసాద్ ఆవిష్కరిస్తారు.

**అధికారులతో సమీక్ష సమావేశం..** శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవములు గురువారం నుండి సోమవారం వరకు ఐదు రోజుల పాటు అత్యంత వైభోవోపేతముగా నిర్వహించి విజయవంతం చేసేందుకు గాను ఆలయ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్యనిర్వాహణ అధికారి దాసరి శ్రీరామ వరప్రసాదరావు అధ్యక్షతన వివిధ శాఖల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ముందస్తు ప్రణాళికను రూపొందించారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188